ప్రజాశక్తి

మంగళవారం 15 ఆగస్టు 2023 1

అనంతపురం శ్రీ సత్యసాయి





విద్యార్థినులపై లైబ్రేరియన్ అసభ్య ప్రవర్తన

'అనంత'కేంద్రీయ విద్యాలయంలో ఉద్రిక్తత

మెయిన్‌లో..



ఎస్ఇకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

హెచ్‌ఎల్సీ ఆధునీకరణతోనే ప్రయోజనం

- కాలువ మరమ్మతులు వెంటనే చేపట్టాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

తుంగభద్ర హెచ్ఎల్‌సి కాలువ ఆధునీకరణ పనులు చేపట్టితేనే రైతులకు ఉపయోగమని, లేకుంటా ఈ సారి కూడా రైతులకు పంట సాగుకు ఇబ్బందులు తప్పవని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తెలిపారు. హెచ్‌ఎల్సీ కాలువ ఆధునీకరణ పనులు చేపట్టి, రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం హెచ్ఎల్‌సి ఎస్ఇ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు ఏకైక సాగునీటి వనరు తుంగభద్ర డ్యాం అన్నారు. ఈ డ్యాం నుంచి హెచ్ఎల్‌సి కాలువ ద్వారా నీరు అందుతోందన్నారు. దశాబ్ధాల క్రితం నిర్మించిన ఈ కాలువ పూర్తిగా మిగతా 3లో



సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీగా ఎమ్మెల్యే నివాసం వద్దకు వెళ్తున్న పేదలు

3లో

పెనుకొండలో ఇళ్ల పట్టాల

పోరాటం ఉధృతం

- సబ్‌కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపు
- ఎక్కడికక్కడ సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టులు



విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం

జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

అనంతపురం : స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సయ్యద్ అహమ్మద్ తౌఫిక్ అనంతపురం జిల్లా నుంచి మూడవ స్థానంలో విజయం సాధించాడు. ఈ విద్యార్థిని ఎజిఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్‌లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, మహేష్, ఎఒ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ బరిలో ఇద్దరు

పుట్లూరు : మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ 1వ వార్డు ఎన్నికల బరిలో ముగ్గురు నిలువగా సోమవారం ఒకరు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో ఇద్దరు బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారి యలమనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి సానుభూతిపరులైన నాగలక్ష్మి, వైసిపి రెబల్ అభ్యర్థి రాజ్యలక్ష్మి పోటీలో నిలిచినట్లు తెలిపారు.

పెద్దవడుగూరు : మండలంలోని వెంకటాంపల్లిలో 4వ వార్డు స్థానానికి టిడిపి, వైసిపి నుంచి ఇద్దరు బరిలో నిలిచినట్లు ఇఒఆర్‌డి నాగేశ్వరశాస్త్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి మద్దతుదారు వల్లపు లక్ష్మీ, వైసిపి మద్దతుదారు గొల్ల లక్ష్మీదేవి బరిలో ఉన్నారన్నారు.

నార్పల : మండలంలో జరగనున్న వార్డు ఉప ఎన్నికల అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు ఎంపిడిఒ దివాకర్, ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహా, పృవేక్షణ అధికారిణి ఉమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సెబ్ జోనల్ డిప్యూటీ కమిషనర్‌గా టి.విజయశేఖర్



అనంతపురం క్రైం : అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోగా టి.విజయశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో అనంతపురం, కడప జిల్లాల్లో సెబ్ అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేసిన ఆయన పదోన్నతిపై జోనల్ డిప్యూటీ కమిషనర్‌గా నియమితులయ్యారు.

వైసిపి నాయకుడికి పరామర్శ

ఉరవకొండ : అనంతపురం పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి నాయకుడు ఆమిద్యాల రాజేష్‌ను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సోమవారం పరామర్శించారు. బిపి కారణంగా ఆదివారం అస్వస్థతకు గురైన రాజేష్ పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడంతోపాటు వైద్యులతో ఆరోగ్య వివరాలు అడిగి


తెలుసుకున్నారు.ఆమిద్యాల రాజేష్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

దేశాన్ని కాపాడుకుందాం..

జాతీయ పతాకాన్ని ఎగురవేసే హక్కు బిజెపికి లేదు
ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి
త్రివర్ణ పతాకంతో ర్యాలీ


గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అసమానతలు, హింస, దోపిడీ, దాడులు లేని సమాజాన్ని నిర్మించుకోవడంతోపాటు సమాజాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదాన్ని తరిమికొట్టి దేశాన్ని కాపాడుకుందామని ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి పిలుపునిచ్చారు. సోమవారం 'సేవ్ ఇండియా' నినాదంతో ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జాతీయ పతాక ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని రైల్వేస్టేషన్ నుంచి 77 అడుగుల జాతీయ పతాకంతో టవర్‌క్లాక్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తిరిగి టవర్‌క్లాక్ మీదుగా రైల్వేస్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ 200 ఏళ్ల బానిసత్వానికి విముక్తి కల్పిస్తూ ఎందరో అమరవీరుల త్యాగం ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఆనాడు భారతీయులకు బానిసత్వాన్ని ప్రయోగించి తెల్లదొరలు సాగించిన నరమేధం ఇప్పటికీ మరచిపోలేమన్నారు. కూడు, గూడు, గుడ్డ కోసం, దేశ వనరులు దేశంలోని ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని జరిగిన మహోధ్యమం మన భారత దేశ స్వాతంత్రోద్యమం అన్నారు. ఈ స్వాతంత్ర్య ఉద్యమంలో కులాలు, మతాలు ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ ఏకతాటిపై నడిచి తెల్లదొరలతో పోరాడారని తెలిపారు. ఈ స్వాతంత్ర పోరాటంలో భగత్‌సింగ్, చంద్రశేఖర్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి విప్లవకారులు ప్రాణాలు అర్పించారన్నారు. గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి దేశవ్యాప్త ఉద్యమాలను కొనసాగించి కులాల మతాలకతీతంగా ప్రజలను చైతన్య పరిచారన్నారు. నాడు దేశ సంపద అంతా బ్రిటిష్ వారు ఇంగ్లాండ్‌కు తరలించారని, వ్యాపారం పేరుతో, పన్నుల పేరుతో భారతీయులను హింసించారన్నారు. ఇలాంటి ఎన్నో సంఘటనల అనంతరం ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అయితే దాదాపు 75 సంవత్సరాల తర్వాత బ్రిటిష్ పాలను తలపించేలా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పాలన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే అధికారం చేపట్టిన తొమ్మిదేళ్ల పాలనలో దేశంలో మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, మత విద్వేషాలు పెరిగిపోయాయని తెలిపారు. దీనికి నిదర్శనం ప్రస్తుతం మణిపూర్‌లో రెండు తెగల మధ్య జరుగుతున్న మారణహోమం అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు నిదర్శనమన్నారు. మణిపూర్‌లో రెండు తెగల మధ్య ఘర్షణలు చెలరేగుతున్న దేశ ప్రధాని స్పందించకపోవడం దారుణంగా ఉందన్నారు. దేశం మొత్తం దిగ్భ్రాంతి కలిగేలా జరిగిన మహిళల నగ్న ప్రదర్శన బిజెపి ప్రభుత్వ అసమర్థతకు అద్దపడుతోందన్నారు. నాటి బ్రిటిష్ పాలనలో జరిగిన దేశ సంపద లూటీని నేటి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దేశంలోని ప్రజలు ఆకలికేకలతో అల్లాడుతుంటే దేశ సంపదను కార్పొరేట్లకు అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, ఎల్‌ఐసిలను కూడా ప్రయివేటీకరణ చేస్తున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో బిజెపి ప్రభుత్వానికి జాతీయ జెండాను ఎగుర వేసే నైతిక హక్కు లేదన్నారు. బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ విద్యార్థులను చైతన్య పరుస్తున్న సేవ్ ఇండియా సేవ్ డెమోక్రసీ పేరుతో తిరంగా ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర గర్ల్స్ కమిటీ సభ్యురాలు రజిత, జిల్లా సహాయ కార్యదర్శి తరిమెల గిరి, సూర్య ప్రకాష్, నాయకులు శివ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రామాంజనమ్మ, విద్యార్థులు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

రైతు కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-పుట్లూరు


ఆర్థికసాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

మండలంలోని చాలవేముల గ్రామానికి చెందిన ఓ రైతు కుటుంబానికి మండల వైసిపి నాయకులు సోమవారం ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. పదేళ్ల క్రితం సుబ్బారెడ్డి, రాజ్యలక్ష్మి దంపతులు మృతిచెందారు. వీరికి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు. వీరందరూ పెదనాన్న శివారెడ్డి, పెద్దమ్మ లక్ష్మీదేవి సంరక్షణలో ఉన్నారు. ఈనేపథ్యంలో ఓ అమ్మాయి వివాహం నిశ్చయం కాగా ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి రూ.20వేలు, ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి రూ.20వేలు, చాలవేముల సాయినాథ్‌రెడ్డి రూ.10వేలు, శ్రీరామిరెడ్డి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయాన్ని శివారెడ్డికి అందజేశారు

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-ఉరవకొండ


ఎమ్మెల్సీ శిమరామిరెడ్డిని సన్మానిస్తున్న హావలిగ గ్రామస్థులు

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విడపనకల్ మండలం హావలిగ గ్రామానికి చెందిన రైతు చింతల శీనా కుటుంబానికి మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. వ్యవసాయంలో తీవ్ర నష్టాలు రావడంతో శీనా ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో కుబుంబాన్ని ఆదుకోవాలని సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో రూ.7లక్షలు మంజూరైంది. దీంతో సంబంధిత చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అందజేశారు. అనంతరం సభ్యులు ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో హావలిగి వైసిపి నాయకులు భూమా విజయ్, నాగరాజు, తిమ్మప్ప, వెంకటేశులు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వంతోనే సమసమాజ నిర్మాణం

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ


మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

దేశంలోని ప్రజలందరూ కుల, మత వర్గ విభేదాలు వీడి భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటేనే సమ సమాజ స్థాపన సాధ్యమని శాసనమండలి సభ్యులు వై.శివరామిరెడ్డి అన్నారు. సోమవారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆజాది క అమృత్ మహోత్సవం, నా మట్టి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులు అన్నారు. బాగా చదివి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే యువత అన్నిరంగాల్లో దూసుకెళ్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, హాస్టల్ వార్డెన్ ఈశ్వరమ్మ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రభాకర్, టెక్నికల్ అసిస్టెంట్ హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు వడ్డే గోవిందు, చుక్కా రాజు, సర్పంచి ఇంద్రమ్మ, ఎంపిటిసిలు మునయ్య, పాపన్న, స్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్ రామాంజనేయులు, వైసిపి నాయకులు గుడిసి గురుప్రసాద్, తిప్పన్న, రామచంద్ర, గురుప్రసాద్, దేవేంద్ర, బాలకృష్ణ, శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్


ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రూరల్ ఎస్ఐ గౌస్ మహమ్మద్ తెలిపారు. సోమవారం తాడిపత్రి రూరల్ పరిధిలోని కడప రోడ్డు చర్చి పాఠశాల వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా రూరల్ బైపాస్ రోడ్డు వద్ద వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడూ తప్పనిసరిగా రహదారి భద్రత, నియమాలు పాటించాలన్నారు. ఈ తనిఖీల్లో రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పోరాటం ఉధృతం

◆ పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయం ముట్టడికి సిపిఎం, వ్యకాసం పిలుపు
◆ ఎక్కడికక్కడ నాయకుల ముందస్తు అరెస్టులు
◆ అర్ధరాత్రి ఇళ్ల వద్దకెళ్లి నాయకులను తీసుకెళ్లిన పోలీసులు



ఇళ్ల పట్టాల సమస్యలపై ఎమ్మెల్యే శంకరనారాయణకు వివరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్



పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడంతో పోలీసు స్టేషన్‌లో ఉన్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండలో ఇళ్లులేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, వ్యకాసం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు ఉధృతం అవుతున్నాయి. గత పది రోజులుగా పేదల ఇళ్ల పట్టాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారులు పోలీసుల చేత ఈ పోరాటాలను అణచివేసేందకు ప్రయత్నిస్తున్నా, నాయకులు వెనక్కు తగ్గడం లేదు. ఆందోళనల్లో భాగంగా సోమవారం నాడు పేదలతో కలిసి పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడికి సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులకు శ్రీకారం చుట్టారు. పెనుకొండ డివిజన్ వ్యాప్తంగా పలు మండలాల్లో సిపిఎం, వ్యకాసం, ఇతర అనుబంధ సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అర్ధరాత్రి సమయంలో పోలీసులు సిపిఎం నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని ముందస్తు అరెస్టు చేశారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హరి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పెద్దన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, సిపిఎం నాయకుడు వెంకటరాముడు, సోమందేపల్లి సిపిఎం మండల కార్యదర్శి రాజగోపాల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చాంద్ బాషా తదితరులను అరెస్టు చేసి మడకశిర, అమరాపురం, చిలమత్తూరు పోలీసు స్టేషన్లకు తరలించారు. పేదల కోసం పోరాటాలు చేస్తుండగా ఇలా అధికారులు ముందస్తు అరెస్టుల పేరుతో సమస్యను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేయడంపై సిపిఎం నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వండి ఎమ్మెల్యేను కోరిన సిపిఎం నాయకులు

పెనుకొండలో సొంత ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, గృహాలు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ డిమాండ్ చేశారు. ఇళ్లులేని పేదలు సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం మధ్యాహ్నం పెనుకొండలో ఎమ్మెల్యే శంకరనారాయణ ఇంటి వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనతో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో సొంత ఇళ్లు లేని పేదలు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్, సబ్ కలెక్టర్, కమిషనర్, కలెక్టర్లకు పలుమార్లు అర్జీలు ఇచ్చారన్నారు. సచివాలయాల్లో సైతం అనేకమార్లు అర్జీలు ఇచ్చారన్నారు. అర్జీ ఇచ్చిన 90రోజుల్లో ఇళ్ల పట్టాలు ఇస్తామన్న ప్రభుత్వ హామీ పెనుకొండలో అమలుకు నోచుకోలేదని చెప్పారు. ప్రభుత్వ స్థలంలో పేదలు గుడిసెలు వేసుకుంటే దానిని కూడా అధికారులు దౌర్జన్యంగా తొలగించడం దుర్మార్గంగా ఉందన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే విషయంపై స్పందించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే శంకర నారాయణ స్పందిస్తూ ఇళ్ల పట్టాల కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి పట్టాలు మంజూరు చేయించేలా అన్ని చర్యలూ తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఎం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, నాయకులు సాంబశివ, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, నారాయణ, తిప్పన్న, నరసింహా, హనుమయ్య, కొండా వెంకటేష్, వెంకటేష్, రంగప్ప పేదలు పాల్గొన్నారు.

4 నామినేషన్లు ఉపసంహరణ

రొద్దం : రొద్దం పంచాయతీలోని 3వ వార్డు ఉప ఎన్నికకు దాఖలైన వాటిలో 8 నామినేషన్లను ఆమోదించినట్లు సోమవారం ఎంపిడిఒ రాబర్ట్ విల్సన్ తెలిపారు. అంగజాల అశ్వర్థమ్మ, ఎల్.ఈశ్వరప్ప బరిలో నిలిచారు. 508 మంది ఓటర్లు ఈ నెల 19వ తేదీ ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ రొద్దం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అని ఎంపిడిఒ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.

In the court of the prl.Junior Civil Judge : Ananthapuramu
O.S. No:1791/2022
Between:
Saddikuti Vasavi ...Plaintiff
And
Jampala Anjiamma ...Defendant
Notice to Defendant.
To
Jampala Anjiamma W/o J.Sardhanappa R/o D.No:5-31, Atmakur Village and Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 18/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440753607

In the court of the prl.Junior Civil Judge : Ananthapuramu
I.A.No:413/2023 in O.S. No:1791/2022
Between:
Saddikuti Vasavi ...Petitioner/Plaintiff
And
Jampala Anjiamma ...Respondant/Defendant
Notice to Respondant.
To
Jampala Anjiamma W/o J.Sardhanappa R/o D.No:5-31, Atmakur Village and Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు పిటీషన్ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 18/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440753607

In the court of the prl.Junior Civil Judge : Ananthapuramu
I.A.No:411/2023 in O.S.No:1787/2022
Between:
Bodhapati Chandra Sekhar ...Petitioner/Plaintiff
And
Jampala Anjiamma ...Respondant/Defendant
Notice to Respondant.
To
Jampala Anjiamma W/o J.Sardhanappa R/o D.No:5-31, Atmakur Village and Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు పిటీషన్ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 23/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440753607

In the court of the prl.Junior Civil Judge : Ananthapuramu
O.S.No:1787/2022
Between:
Bodhapati Chandra Sekhar ...Plaintiff
And
Jampala Anjiamma ...Defendant
Notice to Defendant.
To
Jampala Anjiamma W/o J.Sardhanappa R/o D.No:5-31, Atmakur Village and Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 23/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440753607

విద్యార్థుల ర్యాలీ

గోరంట్ల రూరల్ : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పులేరు, రెడ్డిచెరువుపల్లి సచివాలయాల పరిధిలోని హై స్కూళ్ల విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే హర్ ఘర్ తిరంగ, జెండా ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు, రెవెన్యూ, ఉపాధిహామీ, పంచాయతీ, సచివాలయ సిబ్బంది జెండాలు చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయకులు, సర్పంచులు ప్రభాకర్‌రావు, అశ్వర్థరెడ్డి, వినోద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు శంకర, నాగరాజు, హెచ్‌ఎం ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

హెచ్‌ఎల్సీ ఆధునీకరణతోనే ప్రయోజనం

బలహీనపడిందన్నారు. కాలువ ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వాలు నిర్ణయించి దశాబ్దం గడిచినా ఇప్పటికీ పనులు పూర్తి కాలేదన్నారు. దీనివల్ల జిల్లాకు రావాల్సిన నీటిని పూర్తిగా వినియోగించుకునే అవకాశాలు ప్రతి ఏడాదీ తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం జిల్లాలో సకాలంలో వర్షాలు రాకపోవడంతో నాలుగు లక్షల ఎకరాల్లో విత్తనం వేయని దుస్థితి నెలకొందన్నారు. జిల్లాలో సాగు భూమిలో మూడోంతులు విత్తన వేయలేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కర్నాటకలో కురిసిన వర్షాల వల్ల తుంగభద్ర డ్యాంలో నీరు చేరిందన్నారు. ఇప్పటికే 89 టిఎంసిల నీరు నిలువ ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఈ నీటిలో మన వాటా ప్రకారం విడుదల చేయాల్సి ఉందన్నారు. ఈ నెల 10వ తేదీ రాత్రి బొమ్మనహాల్ మండలం 113 కిలోమీటర్ దగ్గర హెచ్‌ఎల్‌సి ప్రధాన కాలువ నుంచి పెద్ద ఎత్తున లీకేజీ అయ్యిందన్నారు. ఈ లీకేజీని అరికట్టేందుకు నీటి విడుదల సామర్థ్యం తగ్గించారని తెలిపారు. తాత్కాలికంగా ఈ లీకేజీని ఆపేందుకు అధికారులు ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రస్తుతం లీకేజీ జరుగుతున్న ప్రాంతానికి దగ్గరలో నాగలాపురం దగ్గర గత రెండు సంవత్సరాల క్రితం కాలువ మీద ఉన్న ఆ బ్రిడ్జి నిర్మాణం చేయలేదన్నారు. రైతులు వారి సొంత ఖర్చులతో కాలువలో మట్టి బస్తాలు వేసి తాత్కాలికంగా రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం నీరు వస్తుండడంతో మళ్లీ లీకేజీల ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. కాలువ చాలా చోట్ల బలహీనంగా ఉందన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన కాలువ మరమ్మతు, నిర్వహణకు అవసరమైన నిధులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. కాలువ కింద వరి సాగు కోసం నారు వేశారని, అవి ముదిరిపోతున్నాయని తెలిపారు. కావున డిస్ట్రిబ్యూటర్లకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. అనంతరం హెచ్‌ఎల్‌సి ఎస్‌ఇని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, జిల్లా కమిటీ సభ్యుడు వి.రామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, మన్నీల రామాంజి, వెంకటనారాయణ, నగర కమిటీ నాయకులు ప్రకాష్‌రెడ్డి, వలి, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబువి చీప్ పాలిటిక్స్

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



విలేకరులతో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడివి చీప్ పాలిటిక్స్ అని విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం హాలులో అనంతపురం, శింగనమల, ఉరవకొండ నియోజకవర్గాల సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. పుంగనూరు ఘటనలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎవరూ లేరని చెప్పారు. టిడిపి నాయకులే పోలీసులపై దాడికి పాల్పడ్డారన్నారు. తిరిగి వారే ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్రపతికి ఆయన ఎందుకు లేఖ రాశారో తెలియడం లేదని పేర్కొన్నారు. టిడిపి వారు చేసిన దాడిలో పోలీసులకు తీవ్రమైన గాయాలయ్యాయని తెలిపారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇటువంటి చీప్ పాలిటిక్స్‌ను బాబు ప్రయోగిస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో ఆయన అధికారంలో ఉండగా సిబిఐ అక్కర్లేదని చెప్పిన బాబు ఇప్పుడు సిబిఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఇరిగేషన్‌లో రెండు వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని చెబుతున్న చంద్రబాబు రూ.40 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం ఏమిటో వారే చెప్పాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఏ మాత్రం అవగాహన ఉన్నా ఈ విధమైన వ్యాఖ్యలు చేయరని మండిపడ్డారు. ఇక జనసేన అధినేత పవన్ కళ్యాన్ చంద్రబాబు రాసిన స్క్రిప్టును చదువుతున్నాడని ఎద్దేవా చేశారు.

అత్యాచారం ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదు..

స్పందనలో దళిత మహిళ అర్జీ

ప్రజాశక్తి-అనంతపురం

తనపై అత్యాచారం చేశారని ఫిర్యాదు చేసినా కళ్యాణదుర్గం పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోలేదంటూ ఒక మహిళా ఆరోపించింది. ఈ మేరకు ఆమె సోమవారం నాడు పోలీసు 'స్పందన'లో ఎస్పీ శ్రీనివాసులును దళిత సంఘాల నాయకులతో కలసి ఫిర్యాదు చేసింది. దళిత మహిళ నగ్న ఫొటోలు, వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడుతూ సామూహిక అత్యాచారం చేసినట్టు దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. దీనిపై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు స్పందిస్తూ వివరణిచ్చారు. కళ్యాణదుర్గం మండలంలోని ఈస్టు కోడిపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళ ఈనెల 10వ తేదీ రాత్రి ఒక వ్యక్తి తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దీనిపై నిందితుడిగానున్న వ్యక్తిని విచారించినట్టు పేర్కొన్నారు. ఇది ఇంకా విచారణ దశలో ఉన్న సమయంలోనే సదరు మహిళ స్పందనకెళ్లి ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. సామూహిక అత్యాచారం జరిగినట్టు ఆమె ఫిర్యాదులో పేర్కొనలేదని వివరణ ఇచ్చారు. దీనిపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని తెలియజేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మడకశిర

పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన పట్టణంలోని 19, 20 వార్డులు, బేగార్లపల్లిలో పర్యటించగా మహి ళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు రామిరెడ్డి, జయరాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, కృష్ణమూర్తి, కౌన్సిలర్లు సిద్దప్ప, ఎంపిపి కవిత సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పనులను పూర్తి చేయాలని వినతి

మడకశిర : పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని కోరుతూ డిహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు సోమవారం స్పందనలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సర్కిల్‌లో తరచూ డ్రెయినేజీ బ్లాక్ అయ్యి మురికి నీరు రోడ్డు మీదకు వచ్చి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు.వినతి ఇచ్చిన వారిలో నాయకులు ఎంఎస్ రఘునాథ్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

స్పందించకపోతే 25 నుంచి నిరవధిక సమ్మె - మంత్రి పెద్దిరెడ్డికి స్ట్రగుల్ కమిటీ వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శ్రీసత్యసాయి తాగునీటి పథకం స్ట్రగుల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలేదీక్షలు సోమవారం 14వ రోజుకు చేరుకున్నాయి. వీరి సమస్యల పరిష్కారం కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన స్ట్రగుల్ కమిటీ పోరాటంలో భాగంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని జిల్లా పరిషత్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి తాగునీటి పథకం స్ట్రగుల్ కమిటీ సభ్యులు ఎస్.నాగేంద్రకుమార్, ఉపేంద్ర, కెవి.రమణ మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు చెల్లించడంలో నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బడ్జెట్‌ను అధికారులు వినియోగించలేకపోయారని తెలిపారు. అందుకు, సి.యస్.యం. యస్ కారణమని చెబుతున్నారని తెలిపారు. గతేడాది మిగిలిపోయిన బడ్జెట్, ప్రస్తుత సంవత్సరం కొనసాగింపుగా రివైజ్‌కానీ, రెన్యూవల్ కాలేదన్నారు. ఇంత వరకు కొత్తగా బడ్జెట్ కేటాయింపు జరగనేలేదన్నారు. బడ్జెట్ కేటాయించకపోగా, ఎలాంటి బిల్లులు అడగవద్దని రాష్ట్ర ప్రభుత్వం మెమో జారీ చేసిందన్నారు. ఈ కారణంగా కార్మికుల వేతన సమస్య తీవ్రంగా ఏర్పడిందన్నారు. గతనెల 7వతేదీన స్వయంగా కలెక్టర్ ఎమ్.గౌతమి కార్మికుల సమస్యలపై స్పందించి 2 రోజుల్లో రూ.33కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనలు విరమింపజేశారని గుర్తు చేశారు. ఇంత వరకు ఆ నిధులు మంజూరు కాలేదన్నారు. పైప్‌లైన్ వెంబడి తిరుగుతూ, అవసరమైన రిపేర్లు, సామగ్రి వంటి ఖర్చులకు కూడా బడ్జెట్ లేదన్నారు. దీంతో నీటి పథకము అమలుకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. సిబ్బందికి కూడ డ్యూటీ అనుబంధ చేతి నుంచి ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. కార్మికులకు 4 నెలల వేతనాలు లేక కుటుంబాల పోషణ భారం అయిపోయిందన్నారు. పోషించలేని పరిస్థితి, 572 కుటుంబాలు ఆకలి బాధలను తీర్చేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా లోని ప్రజా ప్రతినిధులందరినీ కలిసి విన్నవించినా ఎలాంటి ఫలితం లేదన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో విధులు నిర్వర్తించ లేని స్థితిలో స్కీంలో పని చేసే కార్మికులందరూ ఈనెల 25వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈనెల 10వతేదీనే కలెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇకి వినతి సమ్మె నోటీసులు అందజేశామన్నారు. ఆ లోపు ప్రభుత్వం స్పందించి బకాయి వేతనాలు చెల్లించి, సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ట్రగుల్ కమిటీ నాయకులు శ్రీనివాసులు, తిరుపాల్‌నాయక్, త్రిలోక్‌నాథ్, చింతకాయల నరేష్, గోవిందు, హుస్సేన్‌పీరా, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సమస్యలను వివరిస్తున్న శ్రీసత్యసాయి తాగునీటి పథకం స్ట్రగుల్ కమిటీ సభ్యులు ఎస్.నాగేంద్రకుమార్, ఉపేంద్ర, కెవి.రమణ, తదితరులు



కార్యకర్తను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి కార్యకర్తలకు పరామర్శ

శింగనమల : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగులగుడ్డం తండాకు చెందిన టిడిపి కార్యకర్తలు శ్రీనివాస్‌నాయక్, రామచంద్రనాయక్‌ను ఆ పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల పెద్ద నాగముని, శ్రీనివాస్‌నాయక్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నరేంద్రకుమార్‌యాదవ్, మాజీ ఎంపిటిసి చిక్కాల చంద్రాయుడు, బీసీ సెల్ జిల్లా కార్య నిర్వాహకార్యదర్శి కొయ్యగూర పెద్దన్న గురుగుంట్ల నారాయణస్వామి తదితరులు పరామర్శించారులె

ఈ క్రాప్ బుకింగ్ చేసుకోండి

ఆత్మకూరు : 2023 ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలను ఈ- క్రాప్ బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి జి.సుచరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంటలు నమోదు చేసిన రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ పత్రాలతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్‌ను సంప్రదించి ఖరీఫ్ పంట నమోదు చేసుకోవాలని కోరారు.

పుట్లూరు : 2023 ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఎఒ కాత్యాయిని సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. పంటలు సాగు చేసిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ పత్రాలతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్‌ను సంప్రదించి పంటల వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

యాడికి : మండలంలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయా దుకాణాల్లో విత్తనాలు, పురుగు మందుల రికార్డులు పరిశీలించారు. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ చేయడానికి వెళ్లగా మూతవేసిన విషయాన్ని గుర్తించారు. వెంటనే తెరవాలని యజమానికి ఆదేశాలు జారీ చేయడంతో ఆయన వచ్చిన తెరిచిన వెంటనే ఎరువుల్లో తేడాలు ఉండటంతో సీజ్ చేశారు. అలాగే వెంకట్ ఫర్టిలైజర్ షాపులో రూ.50వేల విలువజేసే యూరియా అమ్మకాన్ని నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ వెంకటరమణ, ఎస్ఐ రవీంద్ర, మండల వ్యవసాయ అధికారి మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థికసాయం

గార్లదిన్నె : మండల పరిధిలోని సిరివరం గ్రామానికి చెందిన పెద్దన్న కుమార్తె శ్రీదేవి వివాహానికి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ సోమవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న, సిరివరం రామకృష్ణ, దేవా, ప్రసాద్, రామంజినాయుడు, నాగేంద్ర, ఆంజనేయులు, ఉదయ్, తరుణ్, సామల మధు, తదితరులు పాల్గొన్నారు.

పారా మెడికల్ కోర్సుల దరఖాస్తు గడువు పొడిగింపు

అనంతపురం : అనంతపురంలోని సవీరా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న పారామెడికల్ ఇన్స్టిట్యూషన్‌లో డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు ఎపి స్టేట్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ నుంచి అనుమతి లభించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌వి.కిషోర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమో ఇన్ కార్డియాలజీ, అనస్తీసియా, డిఎంఐటి, క్యాథ్‌ల్యాబ్, పర్ఫుజన్, డిఎంఎస్‌టి, ఆప్తోల్మాలజీ, డిఎంఎల్‌టి కోర్సుల్లో ఈ ఏడాది నుంచి ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. ఇంటర్‌లో ఏ గ్రూపు విద్యార్థులైనా ఈ కోర్సులు చేయటానికి అర్హులన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ బోధన, ప్రాక్టికల్సతో కూడిన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్.88866 80038గానీ, తమ సంస్థ కార్యాలయంలోగానీ సంప్రదించాలని కోరారు.

41వ డివిజన్‌లో జనసేన జయభేరి

ప్రజాశక్తి-అనంతపురం



ప్రజలకు నమస్కరిస్తున్న టిసి.వరుణ్

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను వివరిస్తూ, అధికారంలోకి వస్తే ఏం చేస్తామని చెప్పేందుకు జనసేన పార్టీ చేపట్టిన జయభేరి కార్యక్రమం సోమవారం నగరంలోని 41 డివిజన్ ఎల్‌బినగర్‌లో సాగింది. ఇందులో భాగంగా జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాకుండా జనసేన అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర, జిల్లా కమిటీ సభ్యులు నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

ఉరవకొండ : ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం విచారణ చేపట్టాలని వార్డు సభ్యులు చేజల ప్రభాకర్, మీనుగ రామాంజనేయులు, ఉరవకొండకు చెందిన జిలాన్‌బాషా, గోపాల్ తదితరులు అనంతపురంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి చెందిన స్థలాలు క్రయవిక్రయాలు, సాధారణ సమావేశాలు జరపకుండా చేస్తున్న కాలయాపన తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.

అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో హర్ ఘర్ తిరంగా

అనంతపురం కలెక్టరేట్ : జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో "మేరీ మాటీ మేరా దేశ్" అనే ప్రచార ఉద్యమంలో భాగంగా "హర్ ఘర్ తిరంగా" సోమవారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆశావాది శశాంక మౌళి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు అవుతున్నా సందర్భంగా మనం అందరం ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను రెట్టించిన ఉత్సాహం, దేశ భక్తి జాతీయతా భావంతో ఘనంగా జరుపుకోవాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు మనమందరం వినమ్రంగా నివాళి అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి విష్ణు ప్రియ, వక్త శాస్త్ర ఉపన్యాసకులు రఘురాములు, అమత లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి

కార్యకర్తలే టిడిపికి బలం

మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమని మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని షాదీఖానా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలో టిడిపికి గొప్ప వరం అన్నారు. టిడిపికి పూర్వవైభవం తీసుకురావాలంటే కార్యకర్తలు గట్టి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఎందుకంటే టిడిపి హయాంలో నీటి శుద్ధ జలకేంద్రం, సీసీరోడ్లు, చెక్‌డ్యాములు నిర్మించడంతోపాటు ఎల్ఎస్ఈడి దీపాలను ఉచితంగా అందించామన్నారు. పేట శివాలయం రోడ్డును విస్తరణ చేయడంతోపాటు సీసీరోడ్డును అంతర్గత మురుగు కాలువలను ఏర్పాటు చేసి సౌకర్యంగా ఉండేలా చేపట్టామన్నారు.

కావున రానున్న ఎన్నికల్లో కూడా టిడిపి విజయం సాధించేందుకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవులాంపల్లి కేశవరెడ్డి, కొండూరు కేశవరెడ్డి, బాలిరెడ్డి, గంగరాజు, నారాయణస్వామి, బాషా, నాగన్న, దివాకరరెడ్డి, హరినాథరెడ్డి, చిరంజీవి, హరిక్రిష్ణారావు, ప్రసాద్‌యాదవ్, ఎద్దుల రామచంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రమేష్‌యాదవ్, సుంకిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, తిలక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటరు జాబితా తయారు చేయాలి

ప్రజాశక్తి-శింగనమల

అధికారులు ప్రణాళికాబద్ధంగా ఓటరుజాబితా తయారు చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంతోపాటు చిన్నమట్లగొంది, కల్లుమడి గ్రామంలో బిఎస్ఒలు చేస్తున్న ఓటరు ఇంటింటి సర్వేను టిడిపి నాయకులు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శింగనమల గ్రామపంచాయతీ పరిధిలోని 82వబూత్‌లో టిడిపి బిఎల్ఎ ఎం.వెంకటలక్ష్మి, చిన్నమట్లగొందిలో టిడిపి బిఎల్ఎ రమేష్, పుల్లయ్య, కల్లుమడిలో టిడిపి బిఎల్ఎ సునీల్, తదితరులు ఆయా బిఎల్ఓలను ఓటరు జాబితా సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా పకడ్బందీగా ఓటరు సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కల్లమడి గ్రామ కమిటీ అధ్యక్షులు సుధాకర్‌నాయుడు, కంబగిరి, అంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ఓటరు జాబితాను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

తపోవనం రోడ్డును వెడల్పు చేయాలి

రిషిత స్కూల్ దగ్గర బ్రిడ్జి నిర్మించాలి - సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నీలిమా టాకీస్ నుంచి తపోవనం వరకూ ఉన్న రోడ్డు వెడల్పు చేయాలని సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో నీలిమా టాకీస్ నుంచి తపోవనం వరకూ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలిమా సర్కిల్ నుంచి తపోవనం వరకూ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. రిషితా స్కూల్ దగ్గర ఉన్న బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎన్ని ప్రభుత్వాలు, పాలక మండలి సభ్యులు మారిన తపోవనం వరకూ ఉన్న రోడ్డు 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉందన్నారు. నగరంలో రోడ్ల విస్తీర్ణం చేపడుతున్నా తపోవనం రోడ్డుకు మాత్రం మోక్షం కలగడం లేదన్నారు. ఈ దారిలో ప్రయాణించాలంటే నరకం కనబడుతోందన్నారు. ఇలాంటి చోట రోడ్డును వేయకుండా ట్రాఫిక్ తక్కువ ఉండే చోట రోడ్లు నిర్మిస్తున్నారని వాపోయారు. ఈ దారిలో రిషితా స్కూల్ దగ్గర బ్రిడ్జి పాడై పోయి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా పాలకుల్లో ఏమాత్రం స్పందన లేదన్నారు. గత సంవత్సరం వర్షాలకు అనంతపురానికి వరద నీరు రావడం కొన్ని వేల కుటుంబాలు వరదలో చిక్కు కోవడానికి ఈ బ్రిడ్జి ప్రధాన కారణమని తెలిపారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు, పాలకులు హడావిడి చేయడం తప్ప ఆ తర్వాత ఈ సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ బ్రిడ్జి ఎత్తు పెంచడానికి పాలకులకు చేతులు రావడం లేదా అని ప్రశ్నించారు. చిన్న పాటి వర్షం వచ్చిన ఈ బ్రిడ్జి చుట్టూ నివసిస్తున్న కాలనీవాసులకు కంటిమీద కునుకు లేకుండా ఉందన్నారు. ఎక్కడ బ్రిడ్జి పొంగి ఇళ్ల లోకి నీరు వస్తుందో అని భయంగా ఉంటుందన్నారు. రంగస్వామి నగర్, కాలనీవాసులు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదని తెలిపారు. అదేవిధంగా సీతా రామాంజనేయ గుడి దగ్గర ఉన్న కల్వర్టు పూర్తిగా కుంగిపోయినా వీరికి కనబడట్లేదని తెలిపారు. ఈ రోడ్డు సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 28న మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు ప్రకాష్, వలి, వెంకటనారాయణ, నగర కమిటీ సభ్యులు మసూద్, ఎన్టీఆర్ శీన, రాజు, జీవ, గఫూర్, నూరుల్లా ఆటో శివ, రామాంజి, విశ్వనాగయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.



రిషిత పాఠశాల వద్ద మురికి కాలువను పరిశీలిస్తున్న సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి, నాయకులు

ఇళ్ల పట్టాల సమస్యలను పరిష్కరించాలి

నియోజకవర్గ సమీక్షలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ



నియోజకవర్గంలో కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఇళ్లపట్టాలు, గిరిజనులకు అసైన్‌మెంట్, అటవీశాఖ భూములను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. సోమవారం ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధిపై అనంతపురం జడ్పీ మీటింగ్ హాల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మండలానికి 500 చొప్పున మంజూరైన 2500 జగనన్న ఇళ్లకు వెంటనే పరిపాలన పరమైన అనుమతి ఇవ్వాలన్నారు. పట్టణంతో కొన్ని గ్రామాల్లో దాదాపు 800 లబ్ధిదారులకు సంబంధించిన ఇళ్లపట్టాల కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే హంద్రీనీవా ద్వారా చెరువులు, పిల్ల కాలువలకు నీరివ్వాలని, సాఫీగా నీరు వెళ్లడానికి ఇరిగేషన్ అధికారులు, ఉపాధి హామీ పనులతో కాలువ గట్లకు మరమ్మతులు చేయాలన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు వేగవంతంగా పరిష్కారించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వజ్రకరూరు, కూడేరు మండలాల్లో అసైన్డ్, ఫారెస్ట్ భూములకు సంబంధించి అర్హులైన రైతులకు పట్టాలు పంపిణీ కోరారు. అలాగే వైఎస్ఆర్ జలకళ కింద దరఖాస్తు చేసుకున్న రైతులకు బోర్లు వేయడంతోపాటు పంపుసెట్లు అందించాలని కోరారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి అనంతపురం

స్థానిక కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహవీర్ డయాగ్నస్టిక్స్ అధినేత జి.విల్సన్ సహకారంతో మంగళవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.విశ్వనాథ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో గుండె సంబంధిత వ్యాధులపై ప్రముఖ గుండె వైద్యులు డాక్టర్ రాకేష్ బార్ అసోసియేషన్ సభ్యులు లాయర్లకు గుండెకు సంబంధించిన సమస్యలపైన అవగాహన కల్పించడంతోపాటు వైద్యసేవలను అందించనున్నట్లు తెలిపారు. మహవీర్ డయాగ్నస్టిక్ సెంటర్ విల్సన్ రక్తపోటు, షుగర్ పరీక్షలను చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని బార్ అసోసియేషన్ సభ్యులు లాయర్లు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుండెపోటుతో యువరైతు మృతి

గార్లదిన్నె : మండల పరిధిలోని కేశవాపురం గ్రామానికి చెందిన యువరైతు రాఘవేందర్‌నాయుడు (42) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. రాఘవేందర్ సోమవారం ఉదయం ట్రాక్టర్‌తో వరి నాటడానికి దుక్కి చేస్తుండగా ఛాతీనొప్పి వచ్చింది. దీంతో ట్రాక్టర్ పైనుంచి కిందకు దిగాడు. వెంటనే కుప్పకూలిపోయాడు. గమనించిన కూలీలు, బంధువులకు సమాచారం ఇచ్చి పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఆరుగురు బైండోవర్

పుట్లూరు : మండల పరిధిలోని చెర్లోపల్లికి చెందిన ఆరుగునికి బైండోవర్ చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. చెర్లోపల్లి పంచాయతీలోని 1వ వార్డుకు ఈనెల 19న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామానికి చెందిన ఆరుగురిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారితో గేట్స్ కళాశాల యాజమాన్యం, సిబ్బంది

కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-గుత్తి

గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పలువురు వృద్ధులకు సోమవారం ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. గేట్స్ కళాశాల డైరెక్టర్ వికే.శ్రీవాణి పుట్టినరోజును పురస్కరించుకుని గతనెల 21న కళాశాల యాజమాన్యం, సక్షమ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ శిబిరంలో దాదాపు 100 మందికిపైగా శస్త్ర చికిత్సలకు వైద్య నిపుణులు ఎంపిక చేశారు. వారికి కడపలోని క్రిష్ణగిరి కంటి వైద్యశాలలో శస్త్ర చికిత్సలు చేయించారు. వీరందరికీ కరస్పాండెంట్ వీకే.పద్మావతమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల రఘునాథరెడ్డి, డైరెక్టర్ వికే.శ్రీవాణి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ భానుకిరణ్, వేణుగోపాలాచారి, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడానికే వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-తాడిపత్రి

విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలోని సృజనాత్మకతను పెంపొందించడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు అనంత గ్రామీణ ప్రగతి బ్యాంకు మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉన్న పద్మవాణి హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాసరచన పోటీలతో విద్యార్థుల్లో సమాజంపైన అవగాహన పెరుగుతుందన్నారు. అంతేగాకుండా విద్యార్థులు బెనుకు లేకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతారన్నారు. ఇకపోతే ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటీపీ నెంబర్లను చెప్పకూడదన్నారు. అన్ని ప్రభుత్వ బ్యాంకుల కన్నా గ్రామీణ ప్రగతి బ్యాంక్ డిపాజిట్‌పై అత్యధిక వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగ పీరయ్య, ప్రధానోపాధ్యాయులు మహబూబ్‌బాషా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీల విజేతలతో అనంత గ్రామీణ ప్రగతి బ్యాంకు మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ నాగ పీరయ్య

భవన నిర్మాణ కార్మికుడి ఆత్మహత్య

గుత్తి : మండల పరిధిలోని బసినేపల్లికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. లచ్చానుపల్లి గ్రామానికి చెందిన రమేష్ (40) 15 ఏళ్ల క్రితం బసినేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మిని వివాహం చేసుకుని ఇక్కడే భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ క్రమంలో రమేష్ తాగుడుకు బానిసయ్యాడు. పని చేస్తే వచ్చే డబ్బుతో రోజూ మద్యం తాగి ఇంటికి వచ్చేవాడు. దీంతో విసుగు చెందిన భార్య లక్ష్మితోపాటుగా కుటుంబసభ్యులు పద్ధతి మార్చుకోవాలని తీవ్రంగా మందలించేవారు. ఈవిషయంపై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు కూడా జరిగేవి. రెండేళ్ల క్రితం మద్యం మత్తులో ఉన్న రమేష్, భార్య లక్ష్మితో గొడవపడి గ్రామ శివారులో రైలు పట్టాలపై చేయి పెట్టడంతో ఎడమ చేయి తెగిపోయింది. ఈనేపథ్యంలో ఆదివారం గ్రామంలో ఓ శుభకార్యానికి వెళ్లాడు. అక్కడ అతిగా మద్యం తాగాడు. దీంతో భార్య, కుటుంబసభ్యులు మందలిస్తారని భయాందోళన చెంది పురుగుల మందు తాగి రాత్రి ఇంటికి వచ్చి పడుకున్నాడు. సోమవారం వేకువజామున రమేష్ నోటి నుంచి తెల్లని నురుగ వస్తుండటాన్ని గమనించిన భార్య లక్ష్మి వెంటనే కుటుంబ సభ్యులకు విషయం తెలిపింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న రమేష్‌ను వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు రమేష్ అప్పటికే మతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

గార్లదిన్నె : మండల పరిధిలోని పెనకచర్ల గ్రామానికి చెందిన బోయ మీనాక్షి (34) సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మీనాక్షి భర్త వేణుగోపాల్ వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకోవడం వల్ల ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతురాలికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. ఇకపోతే తమ ఆడబిడ్డను భర్తే చంపాడని ఆరోపిస్తూ కూడేరు మండలం మరుట్ల రెండవ కాలనీకి చెందిన మీనాక్షి బంధువులు ఆరోపించారు. అంతేగాకుండా వేణుగోపాల్‌ను చంపుతామంటూ గ్రామంలో మారణాయుధాలతో అలజడి సృష్టించడంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

గుత్తి : పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలయ్యాయి. స్థానిక పట్టణంలోని జెండా వీధిలోని ఈద్గా మైదానం వద్ద నివాసం ఉండే భార్యాభర్తలు అబ్బాస్, మాబీ బీసీ కాలనీలో బంధువుల ఇంటికి వెళ్లి ద్విచక్ర వాహనంలో స్వగృహానికి వస్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో గాయపడ్డ దంపతులను స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రేషన్ బియ్యం పట్టివేత

యాడికి : మండల కేంద్రంలోని కోన రోడ్డు సమీపంలో ఉన్న ఓ ఇంటిలో దాచిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ప్లాస్టిక్ సంచుల్లో నిల్వ చేసిన 70 క్వింటాళ్ల బియ్యాన్ని గాజులపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కొనుగోలు చేసినవిగా అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఎస్డీటీ సూర్యనారాయణ, ఎస్ఐ ఫణి, తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

పుట్లూరు : కారు ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటన సోమవారం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. పుట్లూరు గ్రామానికి చెందిన రామాంజులరెడ్డి తమ పొలంలో పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా తాడిపత్రి నుంచి యల్లనూరు మండలం పాతపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కారులో వేగంగా వచ్చి కాలినడకన వెళ్తున్న రామాంజులరెడ్డిని ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు.



మంత్రి పెద్దిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కోదండరామరెడ్డి

ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది వేతనాల కోసం మంత్రి పెద్దిరెడ్డికి వినతి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

జిల్లాలో ఎన్‌హెచ్‌ఎం కింద అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న వందలాది మంది వైద్య ఆరోగ్య సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఎపి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామరెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం కార్యవర్గ సభ్యులతో కలిసి ఉరవకొండ నియోజకవర్గ అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం సిబ్బందికి వేతనాలు అందక కుటుంబపోషణ కూడా భారమైందన్నారు. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి పెద్దిరెడ్డిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి ఎన్‌హెచ్‌ఎం కింద పని చేస్తున్న పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోని సిబ్బందికి సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

క్రాప్ బుకింగ్ చేసుకోండి:ఎఒ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఎఒ సాయికుమార్ సూచించారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రైతు వారి సచివాలయం పరిధిలో వీఆర్వో, వ్యవసాయ అధికారిని సంప్రదించి వారు పంట సాగు చేసిన పొలంలో జియో ట్యాగింగ్ చేసుకోవాలన్నారు. క్రాప్ బుకింగ్ కాకపోతే ప్రభుత్వం అందించే రైతు భరోసా, పిఎం కిసాన్, పంట బీమా, తదితర ప్రయోజనాలు వర్తించవు అన్నారు. ముఖ్యంగా రైతు పండించిన పంటను ప్రభుత్వానికి అమ్మాలన్నా క్రాప్ బుకింగ్ తప్పనిసరి అన్నారు. ఎఒతో పాటు ఇన్‌ఛార్జి ఎస్.గోపాల్, సచివాల వ్యవసాయ అధికారి వీరాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

'స్పందన'కు అధికారుల డుమ్మా

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. ఈ కార్యక్రమానికి సుమారు 16 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా తహశీల్దార్, ఎంపిడిఒ, సిరికల్చర్, పోలీసు, వ్యవసాయ, వెలుగు, ఐసిడిఎస్ శాఖల అధికారులు మినహా మిగిలిన శాఖ అధికారులంతా డుమ్మా కొట్టారు. దీంతో సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మండలంలో విద్యుత్‌కు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నా ఆ శాఖ అధికారులు ఒక్కసారి కూడా స్పందనకు హాజరుకాకపోవడంపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మాజీ సైనికోద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలోని ఎస్‌బీవీఎం డిగ్రీ కళాశాలలో సోమవారం మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సైనికోద్యోగులను కళాశాల యాజమాన్యం తరఫున సత్కరించారు. ఈ సందర్భంగా మాదాని డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు ఫక్రుద్దీన్ కార్గిల్ అనుభవాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి దేశానికి సేవ చేయాలనే దృక్పథాన్ని దృఢ సంకల్పంగా నిర్ణయించుకొని ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి భక్తవత్సలం, ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, రఘునాథరెడ్డి, బాలమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాపురం లేఅవుట్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణ శివారులోని మల్లాపురం లేఅవుట్ కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి బళ్లారి రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున మాట్లాడుతూ కాలనీ కొండ ప్రాంతానికి సమీపంలో ఉండటం, వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రివేళ అడవి జంతువులు, విషపురుగులతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారన్నారు. దీనికి తోడు కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా సమస్యలను సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, పాలకుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేదని ధ్వజమెత్తారు. కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడం ఏంటని మండిపడ్డారు. ఈ కాలనీ ప్రజల ఓట్లతో గెలిచిన కౌన్సిలర్ సైతం కాలనీ వైపు కన్నెత్తి చూడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు తక్షణమే ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో కాలనీ వాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ, పట్టణ సహాయ కార్యదర్శి మధు, నాయకులు తిమ్మరాజు, అంజి, ఎం.ఆంజనేయులు, కాలనీవాసులు అశ్వత్థప్ప, నాగరాజు, రామాంజనేయులు, బాబు, సుబ్బరాయుడు, ఇక్బాల్, మంజు , బాబా, పురుషోత్తం, పాల్గొన్నారు.



రాస్తారోకో చేపట్టిన సిపిఎం నాయకులు, కాలనీ వాసులు

తాగునీటి కోసం ఎంపిడిఒ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-మడకశిర

మండల పరిధిలోని టిడి పల్లి తండాలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామస్తులు పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడి పల్లి తండాలో 4 నెలల నుంచి తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రజలను కానీ పట్టించు కోలేదని ధ్వజమెత్తారు. అయితే ఆ సమయంలో కార్యాలయంలో అధికారులెవరూ లేకపోవడంతో సమీపంలోని మున్సిపల్ కార్యాలయం చేరుకొని అక్కడ స్పందన కార్యక్రమం జరుగుతుండగా నిరసన కార్యక్రమం చేపట్టారు. దీంతో అక్కడే ఉన్న ఎంపిడిఒ సోనియాబాయి బయటికి వచ్చి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలో కొత్త బోరు వేయడానికి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపించామని, అంతవరకూ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. అలాగే అక్కడే ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్‌తో మాట్లాడుతూ ఆ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యని పరిష్కరించాలని కోరారు. తండావాసులు మాట్లాడుతూ గతంలో నీటి సరఫరా సక్రమంగా ఉండేదని అయితే తాగునీటి బోరు సమీపంలో వ్యవసాయ బోరు వేయడంతో ఇబ్బందులు తలెత్తాయని వాపోయారు.



ఎంపిడిఒ కార్యాలయం ముందు బైఠాయించిన టిడి పల్లి వాసులు



భరతనాట్యంలో ప్రతిభ చాటిన చిన్నారులు

రాష్ట్ర స్థాయిలో లేపాక్షి చిన్నారుల ప్రతిభ

ప్రజాశక్తి-లేపాక్షి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో పింగళి వెంకయ్య విశిష్ట పురస్కార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు లేపాక్షికి చెందిన దేవీ నాట్య నిధి మాస్టర్ మంజునాథ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి లేపాక్షికి చెందిన రిషికసాయి, వర్షితలక్ష్మి, చిన్మయి, అమృత, జశుప్రియ ఆ మహోత్సవంలో భరతనాట్యం ప్రదర్శనలో మొదటి స్థానం సాధించారు. దీంతో వీరిని విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ అభినందిస్తూ అవార్డు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే పలువురిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని కదరంపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన పీర్ల పండగ సమయంలో అగ్నిగుండంలో పడి చనిపోయిన రామూర్తి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ ప్రమాద బీమా తక్షణ సాయం సోమవారం రూ. 10వేలు అంద జేసినట్లు పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప తెలిపారు. మిగతా రూ. 4.90 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కామాక్షి, వార్డు సభ్యులు పల్లెప్ప, మాజీ సర్పంచి బొజ్జప్ప, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు 'నిమ్మల' పరామర్శ

గోరంట్ల : మండల పరిధిలోని వెంకటరమణపల్లి గ్రామంలో ఈ నెల 11వ తేదీ జరిగిన దాడిలో గాయపడిన ఆదిమూర్తి, చిన్నగంగప్ప, రామచంద్రప్ప, భాగ్యరాజు, సోమశేఖర్, రత్నమ్మ హిందూపురంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర దేవాంగ సాధికార సమితి డైరెక్టర్ నిమ్మల అంబరీష్, సుబ్రహ్మణ్యం, అంపయ్య, తదితరులు ఉన్నారు.



గాయపడిన వారిని పరామర్శిస్తున్న నిమ్మల కిష్టప్ప

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని పార్టీ జిల్లా అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బికె పార్థసారథి పేర్కొన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని దుద్దెబండ గ్రామంలో మహిళా చైతన్య యాత్రను పెద్దఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న వైసిపి రాక్షస ప్రభుత్వా న్ని సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసిన టిడిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బికె పార్థసారథి సతీమణి కమలమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నాయకులు చిన్నవెంకట రాముడు, కేశవయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, రామలింగనాయుడు, రఘువీరచౌదరి, అంగన్వాడీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి, నియోజకవర్గ అధ్యక్షురాలు అనసూయమ్మ, ప్రధాన కార్యదర్శి అనురాధ, పట్టణ అధ్యక్షురాలు గాయత్రి, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బికె పార్థసారథి, టిడిపి నాయకులు

కమీషన్లపై ఉన్న శ్రద్ధ హెచ్ఎల్‌సిపై ఏదీ.?

సెల్ఫీ ఛాలెంజ్‌లో 'కాపు'పై కాలవ ఫైర్

ప్రజాశక్తి-రాయదుర్గం

జిల్లా జీవనాడి అయిన తుంగభద్ర ఎగువ కాలువకు నాలుగేళ్ల వైసిపి పాలనలో కనీస మరమ్మతులను కూడా జరగలేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా హెచ్ఎల్‌సీ దుస్థితిపై సోమవారం కాలవ తన 18వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా



హెచ్ఎల్‌సి కాలువ వద్ద కాలవ సెల్ఫీ

ఆయన మాట్లాడుతూ కాలువ ఆధునీకరణ పనులను అర్ధాంతరంగా ఆపేసిన జగన్ ప్రభుత్వం తక్షణ మరమ్మతులను సైతం విస్మరించిందన్నారు. హెచ్చెల్సీ ప్రధాన కాలువ రాష్ట్ర సరిహద్దులో రాయదుర్గం నియోజకవర్గం గుండా ప్రవహిస్తున్నా స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఏనాడూ దాని గురించి ఆలోచించలేదన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 32.5 టిఎంసిల నికర జలాల కేటాయింపు ఉన్నా, తుంగభద్ర ఎగువ కాలువ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా తయారవుతోందన్నారు. ఏటేటా ప్రధాన కాలువ కోతకు గురవుతున్నా, గండ్లు పడుతున్నా గట్ల పటిష్టతకు ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. 2006లో నిధులు మంజూరై నిలిచిపోయిన పనుల్లో కొన్నింటిని తాను మంత్రిగా ఉన్నప్పుడు పూర్తి చేశామన్నారు. అత్యవసర సమయాల్లో నీళ్లు పెట్టుకోవడానికి కాలువపై పైపులు వేసుకునే రైతుల నుంచి రూ.10 వేల చొప్పున అక్రమ వసూళ్లు చేసిన ఘనుడు "కాపు" అన్నారు. రైతు సొమ్మును ఆశించే, ఏ నాయకుడూ బాగుపడినట్లు చరిత్రలో లేదన్నారు. హెచ్చెల్సీ ఆధునీకరణ పనుల కోసం రూ. 600 కోట్లతో సిద్ధం చేసిన ప్రతిపాదనలను వైసిపి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే టెండర్లు పిలిచి హెచ్చెల్సీ ఆధునీకరణ పనులను చేపట్టాలని కాలవ డిమాండ్ చేశారు.

వైసిపి పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ

ప్రజాశక్తి-పెనుకొండ

వైసిపి నాలుగేళ్ల పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి శూన్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ విమర్శించారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ గాంధీజీ గ్రామ స్వరాజ్యం కోరుకుంటే జగన్ రెడ్డి గ్రామ వినాశనానికి నాంది పలుకుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి రూపాయినీ తన అవసరా లకు దారి మళ్లించేస్తున్నాడని, దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడి, సర్పంచులు దోషులుగా నిలబడాల్సి వస్తోందన్నారు. దీనికి తోడు పోలీసుల చేత సర్పంచులను అరెస్ట్ చేయించడం దారుణమన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవనాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, డివి ఆంజనేయులు, రాంపురం సర్పంచి శ్రీనివాసులు, మాగేచెరువు సర్పంచి నరసింహులు, ప్రసాద్, సోమశేఖర్, నంజప్ప, త్రివేంద్రనాయుడు, మారుతిప్రసాద్, నరసింహులు, వాసుదేవరెడ్డి, గుట్టూరు శ్రీనివాసులు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ధర్మవరం విద్యార్థిని

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

పశ్చిమగోదావరిజిల్లా భీమవరంలో ఈ నెల 12,13 వతేదీలలో జరిగిన 19వ ఇంటర్ డిస్ట్రిక్ ఫెన్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరచిన ధర్మవరం విద్యార్థిని జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్టు శ్రీవాసవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య తెలిపారు. శ్రీవాసవి జూనియర్ కళాశాలలో బాయికాటి రవిత్రేణి ఎంపిసి ద్వితీయసంవత్సరం చదువుతోంది. ఈ విద్యార్థిని 2015 నుండి ఫెన్సింగ్ గేమ్‌లో శిక్షణ పొందుతోంది. 16వ స్టేట్ లెవల్ ఫెన్సింగ్ పోటీలలో గోల్డ్, సిల్వర్ పతకాలను సాధించింది. అదేవిధంగా 2016 అండర్-14 సెబ్రీ ఈవెంట్లో జాతీయ బ్రాంజ్ మెడల్ సాధించింది.



సాధించిన బ్రాంజ్ మెడల్ చూపుతున్న రవిత్రేణి

2017లో ఒలంపిక్ మిషన్లో క్యాడర్ విభాగంలో 15వ ర్యాంకు సాధించింది. థాయిలాండ్, పోలాండ్ అంతర్జాతీయ టోర్నమెంట్ ట్రైల్స్ ఇండియా జట్టుకి ఎంపికైంది. త్వరలో గుజరాత్లో జరిగే జాతీయ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పాల్గొననుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య. డైరెక్టర్లు భాస్కర్‌రెడ్డి, సోమిరెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు. అంతర్జాతీయ ఒలంపిక్స్ గేమ్స్ లో పాల్గొనాలన్నదే తన లక్ష్యమని ఈసందర్భంగా రవిత్రేణి పేర్కొన్నారు.

నాణ్యతగా డ్రెయినేజీ పనులు

ప్రజాశక్తి బత్తలపల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రయినేజీలు నాణ్యతగా చేపట్టాలని ఎంపీపీ బగ్గిరి త్రివేణిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. సోమవారం మండలంలోని సంగాల, గుమ్మలకుంట ఎస్సీ కాలనీలలో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రయినేజీ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీలు,సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సంగాల పంచాయతీ కేంద్రంలో 5 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు పూర్తి కావడంతో మరో ఐదు లక్షల రూపాయలతో డ్రయినేజీ పనులను చేపట్టారు. అప్రాచెరువు పంచాయతీలోని గుమ్మలకుంట ఎస్సీ కాలనీలో రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. సంగాలలో జరుగుతున్న డ్రయినేజీ పనులను వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డితో పాటు, సంద్రా రామకృష్ణ, చెన్నరాయపట్నం లింగమయ్య, రామచంద్ర, బత్తలపల్లి ముసలప్ప, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గుజ్జల గాయత్రి తదితరులు పరిశీలించారు.



డ్రయినేజీ పనులను పరిశీలిస్తున్న నాయకులు

విద్యుత్ కోతలను నివారించాలి

కొత్తచెరువు : కొత్త చెరువులో వేళపాళా లేని విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ కోతలను నివారించాలని మానవ హక్కుల సంఘం నాయకులు పాపన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రామాంజనేయులు రెడ్డికి సోమవారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో విద్యుత్ కోతలు అధికంగా ఉన్నాయన్నారు. గ్రామాల్లో లోవోల్టేజ్ ఎక్కువగా ఉన్నందున అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. మండలకేంద్రంలోనిముస్లిం కాలనీలో ఉన్న ఉర్దూ పాఠశాల వద్ద విద్యార్థులకు చేతికి అందే ఎత్తులోనే ట్రాన్స్‌ఫార్మర్ ఉందనిదానికి ఎలాంటి రక్షణ లేకపోవడంతో విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

స్పందనకు అధికారులందరూ హాజరుకావాలి

బత్తలపల్లి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మండలస్థాయి అధికారులందరూ తప్పక హాజరు కావాలని తహశీల్దార్ యుగేశ్వరిదేవి. ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో 12 అర్జీలు అందినట్లు వారు తెలిపారు. స్పందన కార్యక్రమానికి ప్రతి అధికారి తప్పక హాజరు కావాలన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయ ఉద్యోగులు అందరూ హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో ఏపీవో ఆదెప్ప, ఎపిఎం సుదర్శన్ రాజు, ఇంజనీర్ రమణయ్య, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ స్థానానికి ద్విముఖ పోటీ

గాండ్లపెంట : మండల పరిధిలోని మల్ల మీద పల్లి పంచాయతీలోని 9వ వార్డు ఉప ఎన్నికకు ద్విముఖ పోటీ నెలకొంది. వైసిపి, టిడిపి మద్దతుదారులు తుదిపోటీలో నిలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సునీత తెలిపారు. వైసిపి మద్దతుతో డి విజయ, టిడిపి మద్దతుతో లక్ష్మీదేవి తుది బరిలో ఉన్నారన్నారు. ఈనెల 19వ తేదీన ఎన్నికలు జరుగుతాయని ఆమె తెలిపారు.

పంట నమోదుపై శిక్షణ

తలుపుల : ఈపంట నమోదుపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఒ, విఎఎ, విహెచ్ఎ, సర్వేయర్లకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ శ్రీధర్, వ్యవసాయ అధికారి షాదబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ క్రాఫ్ బుకింగ్, జియో ట్యాగింగ్ తదతర వాటి గురించి వివరించారు.

క్రీడా సామగ్రి కోసం విరాళం

తలుపుల : మండలంలోని గుండువారిపల్లిలో గల పూల వేణు గోపాల్ రెడ్డి హై స్కూల్ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం మెరుగుదలకు వైసిపి సిఇసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి క్రీడాసామగ్రి కోసం విరాళం అందజేశారు. విద్యార్థుల్లో క్రీడాభివృద్ధికి రూ.20వేలు విరాళం అందజేసిన శ్రీనివాసరెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన విద్యా విధానంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



సమావేశంలో మాట్లాడుతున్న బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత శివశంకర్

ప్రజాశక్తి - కదిరి టౌన్

నూతన విద్యావిధానంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆనర్స్ డిగ్రీతో ఐటీ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని బ్లూమూన్ విద్యాసంస్థలు అధినేత శివ శంకర్ పేర్కొన్నారు .కదిరి రూరల్ ఎర్రదొడ్డి గంగమ్మ వద్ద గల బ్లూమూన్ విద్యా సంస్థల ఆవరణంలో జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అమలుపరిచిన జాతీయ విద్యా విధానంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత తెలిపారు. దేశవ్యాప్తంగా జాతీయ నూతనవిద్యా విధానం అమలుపరచినందున విద్యార్థులు పూర్తిస్థాయిలో రాణిస్తారని తద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు సాధిస్తారని అన్నారు. ఈ విద్యా విధానంపై విద్యార్థులు పరిపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో గతంలో నుంచే ఈ విద్యా విధానం అమల్లో ఉందన్నారు. ఆనర్స్ డిగ్రీ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కోర్స్ పూర్తి చేస్తే దేశంలో ఎక్కడైనా ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని విదేశాల్లో సైతం సులువుగా ఉద్యోగ అవకాశాలు సాధించే అవకాశం ఉందని అన్నారు. డిగ్రీ రెండవ సంవత్సరంలో ఆపేసిన విద్యార్థులకు డిప్లమా సర్టిఫికెట్ అందజేస్తారని దీంతో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. మూడవ సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు గతంలో లాగే డిగ్రీ ఇవ్వబడుతుందన్నారు. నాలుగో సంవత్సరం కొనసాగితే ఆనర్స్ డిగ్రీ పట్టాను అందజేస్తారన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసి కళాశాలల నుంచి కొలువు దక్కేలా ప్రత్యేకంగా ఆనర్స్ కోర్సులకు రూపకల్పన చేశారన్నారు. ఐటీ, పారిశ్రామిక సంస్థలు,ఇతర డిమాండ్ ఉన్న రంగాల్లో మానవ వనరుల అవసరాలకు అనుగుణంగా నూతన సిలబస్‌ను ప్రవేశపెట్టారని చెప్పారు. క్రమశిక్షణతో చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు అన్ని రకాలుగా అండగా ఉండాలని సూచించారు. ముందుగా సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ రెడ్డి , అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు వర్గీకరణ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా వర్గీకరణ పై స్పందించలేదన్నారు. ఎస్సీలకు సంబంధించి 27 సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. వర్గీకరణ చేసేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. అనంతరం కలెక్టర్ అరుణ్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజినప్ప, నాయకులు తిమ్మయ్య, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కదిరి టౌన్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు సాకే శంకర్ ఆధ్వర్యంలో మాజీ విద్యార్థి సంఘం నాయకులు ఉపేంద్ర కాంగ్రెస్ పార్టీలో చేరారు. కదిరి పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి సంఘం మాజీ నాయకులు యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శంకర్ వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అశ్వర్థ నారాయణ, మనోహర్ నాయుడు, అహ్మద్ హుస్సేన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కదిరెప్ప, మాజీ టెంపుల్ చైర్మన్ శ్రీ హరిప్రసాద్, గాలివీడు ఉపేంద్ర, నాగార్జున, శంకర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి చేరిన వారితోనాయకులు శంకర్, తదితరులు

నాణ్యమైన విద్యుత్ అందించాలని రైతుల ఆందోళన



సబ్‌స్టేషన్ ముందు బైటాయించిన రైతులు

ప్రజాశక్తి - చిలమత్తూరు

అప్రకటిత విద్యుత్ కోతలు నివారించాలని వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని దేమకేతేపల్లి పంచాయతీ రైతులు దేమకేతేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు సోమవారం ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా వారు మాట్లాడతూ వ్యవసాయరంగానికి నాణ్యమైన విద్యుత్ అందించకపోవడంతో బోర్లు క్రింద సాగుచేసిన తమ పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. మూడు నెలలుగా తాము ఇబ్బంది పడుతున్నామని అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై వారం రోజుల క్రితం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో దేమకేతేపల్లి సర్పంచి ఈడిగ తిరుమలేష్ ఈ సమస్యను లేవనెత్తారని గుర్తు చేశారు. రైతుల ఆందోళనకు స్థానిక వైసిపి నాయకులతో పాటు వైసిపి సర్పంచి ఈడిగ తిరుమలేష్ మద్దతు తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆందోళన వద్దకు చేరుకున్న చిలమత్తూరు ఇన్‌ఛార్జి ఎఇ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెయిన్ ఫీడర్‌లో సమస్య, అధికలోడు కారణంగా ఈ సమస్య ఏర్పడిందని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మంత్రికి ఘనస్వాగతం

ప్రజాశక్తి - బత్తలపల్లి

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బత్తలపల్లిలో వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. సోమవారం తిరుపతి నుంచి అనంతపురం రోడ్డు మార్గాన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వస్తున్న విషయం తెలుసుకున్న ఏపీ కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. బత్తలపల్లి సమీపంలోని టోల్ గేట్ వద్ద మంత్రి తన కాన్వాయ్ నిలిపి పార్టీ నాయకులతో మాట్లాడారు. అనంతరం ఆయన అనంతపురానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, పార్టీ నాయకులు శ్రీకాంత్, షేక్షావలి, కప్పల సుదర్శన్, సంద్రా రామకృష్ణ, ముసలప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వమంటే అరెస్టులు చేయడం సిగ్గుచేటు

ప్రజాశక్తి- చిలమత్తూరు

ప్రభుత్వ నిబంధనల మేరకు 90 రోజుల స్కీం లో భాగంగా పెనుగొండ మున్సిపాలిటీ ప్రాంతంలో ఇంటి స్థలాల కోసం ధరఖాస్తు చేసుకున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయకపోవడం దుర్మార్గమని ఇందుకు నిరసనగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు పిలుపునిస్తే రాత్రికి రాత్రి నాయకులను అరెస్టు చేయడం సిగ్గు చేటని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్నను, అక్కడి సిపిఎం, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. చిత్త శుద్ధి ఉంటే ఇచ్చిన మాట ప్రకారం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు అరెస్టు చేసి చిలమత్తూరు పోలీస్ స్టేషన్ కు తరలించిన సిపిఎం మండల కార్యదర్శి రాజగోపాల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అన్నమయ్య,చాంద్ బాషాను ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు.

కసాపురానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు

పుట్టపర్తి క్రైమ్ : శ్రావణమాసం పురస్కరించుకుని సత్య సాయి జిల్లాలోని ఆరు ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి మధుసూదన్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 19 నుంచి ప్రతి శని, మంగళవారం శ్రావణమాసంలో సెప్టెంబర్ 12 వరకు అనంతపురం జిల్లాలోని మురిడి, నేమకల్లు, కసాపురం గ్రామాల్లోగల ఆంజనేయ స్వామి దర్శనార్థం ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. ఈ మూడు దేవాలయాలను ఒకేరోజు దర్శించుకోవచ్చన్నారు. జిల్లాలోని పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, మడకశిర డిపోల నుంచి నెల రోజులపాటు ప్రతి శని, మంగళవారం లో ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. ప్రజలు, భక్తులు, పర్యాటకుల సౌకర్యార్థం బస్సులు నడుపుతున్నామని, ఆయా డిపోలలో బస్టాండ్ కౌంటర్లలో ముందుగా టికెట్ బుక్ చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

శ్రీ వారి కల్యాణోత్సవం టిక్కెట్లు విడుదల

కదిరి టౌన్ : పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం టిక్కెట్లను ఆలయ అధికారులు విడుదల చేశారు. శ్రీవారి ఆర్జిత కళ్యాణోత్సవము సేవా శ్రావణ మాసములో బుకింగ్ చేసుకొనుటకు ఈనెల 20 నుంచి సెప్టెంబర్ 12 వరకు నిర్దేశించిన రోజులలో మాత్రమే ఆర్జిత కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఒక రోజుకు 5 కళ్యాణ సేవ టెక్కెట్లు మాత్రమే జారీ చేస్తున్నట్లు వివరించారు.

బస్సుయాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచేందుకు సెప్టెంబర్ 5వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలో చేపట్లే బస్సు యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ కార్యదర్శి వేమయ్యయాదవ్ కోరారు. ఈ బస్సుయాత్రను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం డివిజన్ వ్యాప్తంగా రైతులు సాగు చేసిన పంటను తప్పనిసరిగా ఆయా రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఈ-పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ అల్తాఫ్ అలీ ఖాన్ అన్నారు. సోమవారం రూరల్ మండలం కిరికెర పంచాయితీ అప్పలకుంట వద్ద ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పంటలు వేసిన ప్రతి రైతు సోదరులు అందరూ ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం జియో కోఆర్డినేట్లు ఆధారంగా ఈ పంట నమోదు జరుగుతుందని, ఈ పంట నమోదు చేయించుకొన్న రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, విస్తరణ అధికారి శంకం, రైతు భరోసా సిబ్బంది దిల్షానా , రైతులు పాల్గొన్నారు.

అభాగ్యురాలికి పోలీసుల చేయూత



చిన్నారికి దుస్తులు అందజేస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

తండ్రి అనారోగ్యం, తల్లి మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న 8 సంవత్సరాల ఓ అభాగ్యురాలికి పోలీసులు తమవంతు చేయూతను అందించారు. జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తనవంతుగా రూ. 30వేలు చిన్నారి పేరుమీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. చిన్నారిని రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించారు. భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

పుట్టపర్తి నియోజకవర్గంలో నల్లమాడ మండల కేంద్రానికి చెందిన లక్ష్మీదేవి, సూర్యనారాయణ దంపతులు నిరుపేదలు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. వారికి ఒక కుమార్తె. పేరు స్రవంతి. వయసు8 సంవత్సరాలు. ఈ నేపథ్యంలో ఆ నిరుపేద కుటుంబాన్ని విషాదాలు వెంటాడాయి. 3 సంవత్సరాల కిందట సూర్యనారాయణ చెట్టు పై నుండి పడి వెన్నెముక దెబ్బ తినడంతో మంచానికే పరిమితమయ్యాడు. దీంతో లక్ష్మీదేవి కూలి పనులు చేసుకుంటూ వచ్చిన కాస్తంత సంపాదనతో కుటుంబాన్ని నెట్టుకొస్తుండేది. ఆమె సంపాదన భర్త వైద్యానికి, కుటుంబ పోషణకు ఏ మాత్రం సరిపోయేది కాదు. అయినా అష్ట కష్టాలు పడుతుండేది. ఈ నేపథ్యంలో ఉన్న కష్టాలు చాలవన్నట్లు ఆ కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. కుటుంబాన్ని నడిపిస్తున్న లక్ష్మీదేవి కూడా ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. ఇక మంచానపడ్డ సూర్యనారాయణ, కుమార్తె 8 ఏళ్ల చిన్నారి స్రవంతి కష్టాలు వర్ణనాతీతమయ్యాయి. ఆ పసిపాప మంచానపడ్డ తండ్రికి సపర్యలు చేస్తూ ఉండిపోయింది. రూపాయి సంపాదనలేదు, కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు. వర్షం వస్తే ఆ గుడిసె పూర్తిగా కారుతోంది. దీంతో తండ్రి కూతురు వర్షం వచ్చిన ప్రతిసారి తడిచిపోవాల్సిందే. ఇక చిన్నారి స్రవంతికి ఇరుగుపొరుగువారు ఇచ్చిన బియ్యంతో తండ్రికి వండి పెట్టడం సపర్యలు చేయడమే సరిపోతుంది. పాఠశాలకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. చేతిలో కనీస ఖర్చులకు కూడా చిల్లిగవ్వ లేదు. పాఠశాలకు వెళ్తున్న తోటి చిన్నారులని చూసి తనకు ఆ అవకాశం లేదని కుమిలిపోతుండేది. ఆ చిన్నారి పరిస్థితి, ఆ కుటుంబ దుస్థితిని తెలుసుకొన్న ఎస్పీ మాధవరెడ్డి చలించిపోయారు. వెంటనే స్పందించారు. ఆ అభాగ్యులకు అండగా నిలవాలనుకున్నారు. తక్షణమే ఆ కుటుంబానికి దుస్తులు నిత్యావసరాలు అందజేయాలని నల్లమాడ పోలీసులకు సూచించారు. తనవంతుగా రూ. 30వేలు చిన్నారి పేరున బ్యాంకు లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ చిన్నారిని నల్లమాడలోని రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించారు. ఆ కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే కాదు కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటామని చాటిచెప్పారు పోలీసులు..



అవార్డు అందుకుంటున్న కన్నా వెంకటేష్

ధర్మవరం వాసికి భారతీయ రక్తదాత సేవా పురస్కారం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణానికి చెందిన కన్నావెంకటేశ్ గుంటూరు జిల్లా పొన్నూరులో సోమవారం భారతీయరక్తదాత సేవా పురస్కారాన్ని అందుకున్నారు. గుంటూరు జిల్లా పొన్నూరులో కిరాణా మర్చంట్ పంక్షన్ హాల్‌లో పొన్నూర్ బ్లడ్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రదానంచేశారు. ఇం దులో భాగంగా ధర్మవరానికి చెందిన కన్నావెంకటేశ్ చేస్తున్న సేవలను గుర్తించి ఆయనను పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య శాలువాతో సత్కరించి అవార్డు ప్రదానం చేశారు. రక్తదాతలను, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను పొన్నూరు ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకుందాం



శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, తదితరులు

ప్రజాశక్తి -కదిరి టౌన్

ప్రతి పౌరుడు పుట్టిన నేల కోసి, దేశం కోసం పనిచేయాలని ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి మున్సిపల్ ఆవరణంలో జాతీయ జెండాను సోమవారం ఎగురవేసి పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాజ్యం కోసం పోరాడి, ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకొని వారి జ్ఞాపకాలకు చిహ్నంగా మొక్కలు నాటడం ఎంతో సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీసా సాదిక్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు , వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమకు అనుకూలంగా ఉన్న స్థలాల్లో ఐదు చెట్లు నాటాలన్నారు. ఈనెల 29వతేదిన ప్రతి వార్డు నుంచి వెయ్యి కేజీలు ప్లాస్టిక్ కలెక్ట్ చేయాలన్నారు. ఎవరైతే ఎక్కువ తెస్తే వారికి మొదటి బహుమతి రూ.50వేలు, రెండో బహుమతి రూ.30వేలు, మూడో బహుమతిగా రూ.20వేలు ఇస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు 2వేల కేజీలు ప్లాస్టిక్ తీసుకువస్తే వారికి ఇదే తరహాలో నగదు బహుమతులు ఇస్తామని తెలిపారు. ఇళ్లలో ఉన్న ప్లాస్టిక్, రోడ్లమీద చూస్తున్న ప్లాస్టిక్ కలెక్ట్ చేయాలన్నారు. 23వతేదీన క్రీడా మైదానంలో ప్లాస్టిక్‌ను తీసుకువస్తే ఎవరైతే ఎక్కువ కలెక్ట్ చేశారో వారికి నగదు బహుమతులు ఉంటాయన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి నియోజకవర్గ, జిల్లాస్థాయి, రాష్ట్రాస్థాయి పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ క్రీడల్లో 5 రకాల క్రీడలు క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ, బాలా బ్యాడ్మింటన్ క్రీడలుంటాయన్నారు. క్రీడాకారులకు కిట్లు కూడా అందిస్తామని చెప్పారు. అనంతరం విశ్రాంత ఆర్మీ జవాన్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి పలు లేఅవుట్లలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ ఛైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్ బేగం, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మొక్కలు పెంచడం వల్ల ఆరోగ్యంతో పాటు స్వచ్ఛమైన ప్రాణవాయువు లభిస్తుందని ఏపీవో కుందానం ఆదెప్ప పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గరిశలపల్లి, తంబాపురం, పోట్లమర్రి గ్రామ పంచాయతీల్లో నా భూమి-నా దేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచకపోతే రాబోయే రోజుల్లో భావితరాలకు ముప్పుతప్పదన్నారు. చెట్లు ఎక్కువగా ఉన్న చోట విరివిగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. అంతకు ముందు అమరవీరులను స్మరిస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జెడాను ఎగురవేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పద్మావతి, సానే జయచంద్రారెడ్డి, లక్కల దామోదర్, వైసిపి నాయుకులు నాగిరెడ్డి, చెన్నారెడ్డి, ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు సుడాక్టర్ నాగార్జున, రాము, గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : మాతృభూమి కోసం జీవించడమే దేశానికి మనం అర్పించే నిజమైన నివాళి అని సర్పంచి శివశంకర్ రెడ్డి, సిఎల్ఆర్‌సి శారద, సాంకేతిక సహాయకులు రాజారెడ్డి,ఎపిడి సహాయకులు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం పంచాయతీ నారప్పగారిపల్లిలో సోమవారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నారప్ప గారి పల్లి ప్రాథమిక పాఠశాల అవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు చెన్నారెడ్డి, రమణ, వరదారెడ్డి, నంజిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుధాకర్, దిలీప్, నరేంద్ర, రామచంద్ర, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసమ్మ, వాలంటీర్లు , వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : తాడిమర్రి మండలంలోని పెద్దకోట్ల, చిల్లకొండయ్యపల్లి, దాడితోట గ్రామ పంచాయతీల్లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పెద్దకోట్ల గ్రామసచివాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, సర్పంచి శ్రీరాములు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

కలెక్టర్ అరుణ్ బాబు



కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న అర్జీదారుడు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి 27 అర్జీలను కలెక్టరు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కొండయ్య, ఆర్‌డిఒ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లా, డివిజన్, మండల స్థాయిలోని అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్, ఎస్‌ఎల్‌ఎ రీ ఓపెనింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. మంగళవారం పోలీస్ పరేడ్ మైదానం లో జరిగే స్వతంత్ర దినోత్సవ వేడుకలలో అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మునిసిపాలిటీ పరిధిలోని చిన్నపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, కౌన్సిలర్ చెరువుభాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, రాష్ట్ర నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఒ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ చంద్ర మౌళి రెడ్డి, డిపిఒ విజయ్ కుమార్, సర్వే ల్యాండ్స్ ఏడీ రామకృష్ణ, పట్టు పరిశ్రమల శాఖ జేడీ పద్మమ్మ, డ్వామా పీడీ రామాంజనేయులు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ మహిళా పోలీస్‌గా కవిత

ప్రజాశక్తి-హిందూపురం

విధుల్లో తనకు కేటాయించిన పనులను సక్రమంగా నేరవేర్చడంతో హిందూపురం పురపాలక సంఘంలోని 13వ వార్డు సచి వాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ కవితను రాష్ట్ర ఉత్తమ మహిళా పోలీస్‌గా ఎంపిక చేస్తు గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ నుంచి సోమ వారం ఉత్తర్వులు అందాయి. దీంతో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కవితను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతు తన వార్డులో బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను అడ్డుకోవడం తదితర వాటిలో నైపుణ్యతను ప్రదర్శించడంతో తనకు ఎంపిక చేశారన్నారు. మంగళవారం విజయవాడలో అవార్డును అందుకోవడానికి వెళుతున్నట్లు తెలిపారు.



అవార్డుకు ఎంపికైన కవిత

ధర్మవరం వ్యాపారులకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న పట్టుచీరల తయారీ సంఘంఅధ్యక్షులు గిర్రాజురవి, తదితరులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టుచీరల వ్యాపారులకు తాము అండగా ఉంటామని పట్టుచీరల తయారీ సంఘం పట్టణ అధ్యక్షులు గిర్రాజు రవి. పేర్కొన్నారు. స్థానిక శమీనారాయణస్వామి దేవాలయంలో సోమవారం పట్టుచీరల వ్యాపారులతో ఆ సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గిర్రాజు రవి మాట్లాడుతూ ఇప్పటికే విజయవాడలోని ఆలయశిల్క్ అధినేత అవినాశ్రుప్తా ధర్మవరం వ్యాపారులకు వేలకోట్ల రుపాయిలు బకాయి లున్నారన్నారు. గత కొన్ని రోజులుగా విజయవాడకు వెళ్లి అసోషియేషన్ తరపున పోరాటం చేసి రూ.5 కోట్లు రికవరీ చేశామన్నారు. ఇందులో కొంతమందికి 10శాతం వడ్డీతో కూడా బకాయిలను ఇప్పించామన్నారు. ధర్మవరంలో 18 మంది వ్యాపారులతో కలసి పట్టణంలో పోలీస్ స్టేషన్లో కేసుల ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌లో ధర్మవరం వ్యాపారులకు రూ.100కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటిని కూడా వసూలు చేస్తామని అన్నారు. ధర్మవరం వ్యాపారులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ఈసందర్భంగా పట్టుచీరల తయారీ వ్యాపారుల సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షులుగా కలవలరాంకుమార్, పోలా వెంకటనారాయణ, ఉపాధ్యక్షులుగా నాగభూషణరెడ్డి, పోలా ప్రభాకర్, నీలూరి శ్రీనివాసులు, రంగంఆది, కార్యదర్శిగా దత్తశివ, కోశాధికారిగా మురళీధర్, సహకోశాధికారిగా హేమంత్ కుమార్‌తో పాటు 10మంది డైరెక్టర్లను ఎంపికచేశారు.

పంచాయతీ పోరులో ఇద్దరే...

వైసిపి రెబల్ అభ్యర్థికి వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ పదవి ఎర నామినేషన్ ఉపసంహరించుకున్న మహేంద్రరెడ్డి



నామినేషన్‌ను ఉపసంహరణ చేసుకుంటున్న మహేంద్ర రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం చలివెందల గ్రామపంచాయతీ పోరులో ఇద్దరే మిగిలారు. నామినేషన్ చివరి రోజున ఐదుగురు బరిలో ఉండగా ఇందులో ఇద్దరు అదనంగా చెరువు సెట్ నామినేషన్ వేయడంతో మొత్తం 7 నామినేషన్లు మిగిలాయి. సోమవారం ఉపసంహరణ నేపథ్యంలో లక్ష్మీ నారాయణ రెడ్డి, మహేంద్ర రెడ్డి, వెంకటరెడ్డి తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పంచాయతీ సర్పంచి పోరులో వైసిపి బలపరుస్తున్న ఉపేంద్ర రెడ్డి, టిడిపి బలపరుస్తున్న రవీంద్ర రెడ్డి నిలిచారు. వైసిపి రెబల్ గా బరిలో ఉన్న మహేంద్ర రెడ్డిని గత రెండు రోజులపాటు అధికార పార్టీ నేతలు బుజ్జగించి, చివరకు హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్ష పదవి ఎర వేసి నామినేషన్ ఉపసంహరించుకునేలా చేశారు. మహేంద్ర రెడ్డి ఒప్పుకోకపోవడంతో ఇన్‌ఛార్జి దీపిక తన లెటర్ ప్యాడ్ లో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి మహేంద్ర రెడ్డిని ఉపాధ్యక్ష పదవిలో నియమించాలని రెకమెండ్ చేస్తూ లేఖను పంపడంతో ఆయన ఉపసంహరణకు అంగీకరించారు. మహేంద్ర రెడ్డి మనసు మారకముందే అతనితో కలిసి ఇన్‌ఛార్జి దీపిక భర్త వేణు రెడ్డి, వైసిపి నాయకులు హనుమంత రెడ్డి, శ్రీరామిరెడ్డి తదితర నాయకులు మండల పరిషత్ కార్యాలయాలని వెళ్లి ఎన్నికల అధికారి కిష్టప్పను కలిసి నామినేషన్ ఉపసంహరణ చేసుకున్నారు.

పేదల అభివృద్ధే వైసిపి ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి కదిరి అర్బన్

పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే వైసిపి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులకు, జిసిఎస్ మండల ఇన్‌ఛార్జులకు, సచివాలయ కన్వీనర్లకు నిర్వహించిన జిసిఎస్ నమోదు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రాస్ రూట్ లెవెల్ లో పార్టీ బలోపేతానికి ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు సచివాలయ కన్వీనర్లను, అలాగే ప్రతి వాలంటీర్ పరిధిలో గృహ సారథులను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం జెసిఎస్ ఇన్‌ఛార్జులకు, సచివాలయ కన్వీనర్లకు, గృహ సారథులకు ఇన్స్యూరెన్స్ అందజేస్తామని తెలిపిన ప్రకారం ఇన్స్యూరెన్స్ నమోదు పక్రియను జిల్లాలోనే మొదటిసారిగా కదిరి నియోజకవర్గం లో పూర్తి చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడు చూడనటువంటి అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరుస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సమిష్టిగా కషిచేసి రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ఆశయాన్ని సఫలీకతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు

రైలు ఢీకొని దంపతుల మృతి

ధర్మవరం టౌన్ : రైలుపట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొని దంపతులు మృతిచెందిన సంఘటన సోమవారం ధర్మవరంలో చోటు చేసుకుంది. బంధువులు, హిందూపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు...కనగానపల్లి మండలం కోనాపురం గ్రామానికి చెందిన నరసింహులు(60), రాములమ్మ (58) అనే దంపతులు ధర్మవరంలోని ఎల్-4 కాలనీలో ఉన్న తన కుమార్తె సుభాషిణి ఇంటికి పీర్లపండుగకు వచ్చారు. తిరిగి ఉపాధి కోసం హిందూపురానికి వెళ్తున్న సమయంలో కేతిరెడ్డికాలనీ సమీపంలో రైలు రావడాన్ని వారు గమనించక పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆ భార్యభర్తలిద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న హిందూపురం రైల్వేపోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుల కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు చెప్పారు.

వ్యక్తి ఆత్మహత్య

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన నరసింహులు (65) అనే వ్యక్తి ఊజీమాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... ఇందిరమ్మకాలనీకి చెందిన నరసింహులు బహిర్భూమికి వెళ్లి అక్కడ ఊజీమాత్రలుమింగి అనంతరం ఇంటికి వచ్చి ఊజీ మాత్రలు మింగినట్లు కుటుంబసభ్యులకు చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నరసింహులు మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

కొత్తచెరువు : మండలకేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. అనుమతి లేకుండా నిల్వ ఉంచిన ఎరువులు,మందులను అధికారులు సీజ్ చేశారు. కొత్తచెరువులోని కోరమండల్ ఇంటర్నేషనల్ షాపు, లక్ష్మీ గణేష్ ట్రేడర్స్‌లో తనిఖీ నిర్వహించిన అధికారులు కోరమండల్ షాప్‌లో రూ. 13650ల విలువగల పురుగుల మందులకు ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేనందున వాటి అమ్మకాలను నిలిపివేయించారు. లక్ష్మీ గణేష్ ట్రేడర్స్‌లో 11.15 టన్నుల ఎరువులను స్టాక్ రిజిస్టర్లో నమోదు చేయనందున వాటిని విక్రయించరాదని ఆదేశించారు. ఇద్దరు డీలర్లు 21 రోజుల లోపు సంబంధిత డాక్యుమెంట్లు చూపించి సరుకు అమ్ముకోవడానికి అనుమతి పొందాల్సి ఉంటుందని ఏవో నటరాజ్ తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ జైపాల్ రెడ్డి, ఏవో ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.54 లక్షలతో వాకింగ్ ట్రాక్

ప్రజాశక్తి-హిందూపురం

ఏపీ క్లీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ నిధుల కింద మంజూరైన రూ. 54 లక్షలతో కొట్నూరు కాలువపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పనులను ఇన్‌చార్జ్ దీపిక సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, కౌన్సిలర్ పార్వతి నాగరాజు, రామచంద్ర, షాజియా, మణి నాగరాజు, గిరి, జయప్ప, గుడ్డం దాదు, నాగేంద్రబాబు, రోషన్ అలీ, మల్లికార్జున, మల్లి గౌడ్, మహిళా అధ్యక్షురాలు నాగమణి, చాంద్ బాషా, రాంమూర్తి జబ్బార్,, బ్యాంక్ అశ్వత్ రెడ్డి, ఈడిగ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఈ నెల 13 న శ్రీకాకుళంలో జరిగిన 5 వ రాష్ట్ర స్క్వ్య మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ - 2023 పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లా కదిరి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనపరిచారు. ఈ పోటీలలో విద్యార్థులు వయస్సు,బరువు ప్రకారం వారికి ఖవానకీ,లోబా క్యాటగిరిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కదిరి విద్యార్థులు ఖవానకీ,లోబా పోటీలలో 11 మంది పాల్గొని 8 బంగారు,1 సిల్వర్ 3 కాంస్య పతకాలను సాధించారు. పోటీలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ స్క్వ్య మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర చైర్మన్ ఇస్మాయిల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఇబ్రహీం, ఉపాధ్యాయులు అభినందించారు.





ప్రజాశక్తికి

43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించుకున్న శుభ సందర్భంగా ఇవే స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 42 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 43వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా అందరికీ ఇవే మా శుభాకాంక్షలు

15 India Independence Day August 15

అనంతపురం నగరపాలక సంస్థ అభివృద్ధికి

పన్నులు చెల్లిద్దాం - సేవలు పొందుదాం.....

సుందర అనంత కోసం - మనమంతా చేయిచేయి కలుపుదాం.....



ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు

Happy INDEPENDENCE DAY

15th

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుధంగా మలచి ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరు చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రిక 43వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ బృందానికి హార్ధిక శుభాకాంక్షలు. నేడు 77 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ప్రజాశక్తి 43 1981-2023 వార్షికోత్సవం

మీ... ఇంజనీరింగ్ విభాగం, అనంతపురం నగరపాలక సంస్థ



శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆజాదీ కా అమృత్ మహోత్సవం

ప్రజాశక్తి-రాయదుర్గం

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప ఆధ్వ ర్యంలో 'నా భూమి-నా దేశం-నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం' శిలా ఫలకాన్ని ఆవిష్కరించి పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు మొక్కలు నాటారు. అలాగే మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, డిఈ సురేష్, కౌన్సిలర్లు గోవింద రాజులు, గోవింద, శివకుమార్, శారద, శ్రీలక్ష్మీ, ఫక్రుద్దీన్, పెద్దవన్నూరప్ప, శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ మెంబర్లు నజీర్, శ్రీనివాస్, వైసిపి వార్డు ఇన్‌ఛార్జులు శివ, శివప్ప, బషీర్, గంగాధర్, దివాకర్, నిజాముద్దీన్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే టిడిపి ధ్యేయం

ప్రజాశక్తి-మడకశిర

మహిళలను అభివృద్ధి పథంలో నిలపడమే ప్రధాన ధ్యేయంగా టిడిపి అధినేత చంద్రబాబు పనిచేస్తున్నారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గంగులవాయిపాల్యం గ్రామంలో సోమవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండు మల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మహిళలు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి మహాశక్తి పథకం, టిడిపి అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి కన్నా నరేష్, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు కాంతరాజ్, యూనిట్ ఇన్‌ఛార్జులు, మహిళా సంఘం అధ్యక్షులు లక్ష్మమ్మ, మమత, సంఘం సభ్యులు లక్ష్మీనరసమ్మ, ప్రభావతమ్మ, నరసమ్మ, సుగుణమ్మ, లక్ష్మీదేవమ్మ, తెలుగు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రికి వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం

మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప ఓ లేఖలో కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె లేఖలను ఆమె కుటుంబ సభ్యులు పొరాలు రాజు ద్వారా మంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి, కార్యదర్శి విజయ్‌కుమార్‌కు అందజేశారు. పట్టణంలో మురికి నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి రూ. 800 కోట్లు, భూగర్భ మురికినీటి కాలువల నిర్మాణానికి రూ. 400 కోట్లు, డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు రూ. 20 కోట్లు మంజూరు చేయాలని ఆ లేఖలో కోరారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించినట్లు ఛైర్‌పర్సన్ శిల్ప తెలిపారు. పట్టణ అవసరాలకు తగిన విధంగా డంపింగ్ యార్డ్, మురికి నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరినట్లు ఆమె తెలిపారు.



కేంద్ర మంత్రి కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న పొరాలు రాజు

రైతుల సంక్షేమమే ధ్యేయం : మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని, వారి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీటి పథకం కింద రాయదుర్గం, ఉరవకొండ, శింగనమల నియోజకవర్గాలకు సంబంధించిన డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, తదితరులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 71 మంది రైతులకు రూ.2.2 కోట్లు విలువజేసే డ్రిప్ పరికరాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఉరవకొండ నియోజకవర్గం పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 62 మంది రైతులకు రూ.82.5 లక్షలు విలువ చేసే స్ప్రింక్లర్ పరికరాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. శింగనమల నియోజకవర్గం పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 89 మంది రైతులకు రూ.2.5 కోట్ల విలువ చేసే డ్రిప్ పరికరాలను అందించినట్లు తెలిపారు. రైతులకు అన్ని రకాలుగా మంచి చేయడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులు సబ్సిడీతో అందించిన డ్రిప్ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు అన్ని విధాల అండగా ఉంటున్నారన్నారు. రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను ప్రభుత్వం అందజేస్తోందని, పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, ఉద్యాన శాఖ డిడి రఘునాథరెడ్డి, ఏపీఎంఐపి పీడీ ఫిరోజ్ ఖాన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



డ్రిప్ పరికరాల వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి

దేశాభివృద్ధికి పునరంకితమవుదాం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ చేస్తూ దేశ అభివృద్ధికి పునరంకితమవ్వాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా॥పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి-నా దేశం నినాదంతో వసుధకు వందనం కింద నిర్మించిన నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి, ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసీ రీజనల్ డైరెక్టర్ మంజుల, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నా భూమి నా దేశం కింద వీరులను స్మరిస్తూ, వారికి వందనం చేస్తూ శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం దేశ రాజధానికి తరలించేందుకోసం జిల్లా నుంచి సేకరించిన మట్టి కలశాన్ని మంత్రికి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. దేశ వారసత్వ సంపదను చూసి వాటి అభ్యున్నతికి ఎల్లప్పుడూ కృషి చేయాలన్నారు. దేశ ఐక్యత, ఐకమత్యం కోసం ఎల్లప్పుడూ పాటుపడాలన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్కరూ తమ విధులను, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల స్ఫూర్తితో దేశాన్ని రక్షించాలని, గౌరవించాలని, అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, కలెక్టర్ ఎం.గౌతమి

మహిళాభివృద్ధిలో ఏపీ దేశానికే ఆదర్శం

వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక

ప్రజాశక్తి-హిందూపురం

మహిళాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైసిపి నియోజక వర్గ సమన్వయ కర్త, ఇన్‌ఛార్జి దీపిక అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంజీఎం మైదానంలో హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా మెప్మా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 4వ విడత సున్నా వడ్డీ నిధులకు సంబంధించి మెగాచెక్కును మెప్మా మహిళలకు దీపిక అందించారు. వైఎస్ ఛైర్మన్ బలరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దీపిక, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, వార్డు కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ఇతర ప్రతిపక్షాలు ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. మొత్తం నాలుగు సంవత్సరాలకు హిందూపురం పురపాలక సంఘంలో సున్నా వడ్డీ క్రింద రూ.12.49 కోట్లు మంజూరు అయిందన్నారు. ఈ సందర్భంగా మహిళలు చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్, షాజియా, పార్వతీ నాగరాజు, గిరి, మల్లికార్జున, మణి, నాగరాజు, మల్లికార్జునగౌడ్, పి. రాధమ్మ, నాగేంద్రబాబు, రోషన్ అలీ, రామచంద్ర, నాగేంద్రమ్మ, సునీత వెంకటేష్ రెడ్డి, చిన్నమ్మ, వైసిపి నాయకులు, తెలుగు తల్లి పట్టణ సమైక్య, భరతమాత పట్టణ సమైక్య ప్రతినిధులు, మెప్మా అధికారులు కృష్ణప్ప, హరినాథ్ రెడ్డి, సిబలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న ఇన్‌ఛార్జ్ దీపిక

విద్యుత్ బిల్లులు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం : టిడిపి

మడకశిర : అమరాపురం మండల పరిధిలోని హేమావతి గ్రామంలో ఆగిపోయిన రక్షిత తాగునీటి పథకం వాటర్ ప్లాంట్‌ను సోమవారం టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గణేష్ మాట్లాడుతూ హేమావతి గ్రామం లో ప్రజలకు రక్షిత తాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో టిడిపి హయాంలో రూ. 10 లక్షలు వెచ్చించి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయగా వైసిపి ప్రభుత్వంలో కనీసం విద్యుత్ బిల్లు చెల్లించలేని దౌర్భాగ్య స్థితి నెలకొందని ధ్వజమెత్తారు. పంచా యతీ తరపున విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో రక్షిత తాగునీటి పథకం వాటర్ ప్లాంట్ నిర్వహణ నిలిచిపో యిందని, దీంతో గ్రామస్తులు బానిగిరే గ్రామం వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నట్లు వాపోయారు. వాటర్ ప్లాంట్‌ను పరిశీలించిన వారిలో ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు జయకుమార్, కన్వీనర్ శివప్ప, సీని యర్ నాయకులు రామచంద్రప్ప, బూత్ కన్వీనర్ శ్రీనివాసయాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి కృష్ణమూర్తి, రాష్ట్ర బిసి సాధికార కమిటీ సభ్యుడు మంజునాథ్, ఎంపిటిసి ఓంకారస్వామి, గౌడ్ రంగప్ప, శివకుమార్, వార్డు మెంబర్ సిద్ధు, తదితరులు ఉన్నారు.



రక్షిత మంచి పథకాన్ని చూపెడుతున్న టిడిపి నాయకులు



హైకోర్టు జడ్జితో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

హైకోర్టు జడ్జిని కలిసిన ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ కె.మన్మధరావును జిల్లా ఎస్పీ శ్రీ కె.శ్రీనివాసరావు కలిశారు. సోమవారం నాడు స్థానిక ఆర్అండ్‌బి అతిథి గహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనతో కాసేపు మాట్లాడారు.

నేడు మాంసం మద్యం అమ్మకాలు నిషేధం

రొద్దం : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం(నేడు) మండలంలో జంతువధ, మద్యం అమ్మకాలు నిషేధమని, ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగస్వామి హెచ్చరించారు. రొద్దంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ నేడు జంతువధ, మద్యం అమ్మకాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా రహస్యంగా నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

పకడ్బందీగా ఓటర్ల తుదిజాబితా

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణం వ్యాప్తంగా ఇంటింటి సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నామని, దీనికి అఖిలపక్ష నాయకులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగ కమిషనర్ మాట్లాడుతు ఓటర్ల తుది జాబితను 2024 జనవరి 5న ప్రచురించేందుకు తగిన చర్యలు చేపడుతు న్నామన్నారు. ఈసందర్భంగా అఖిలపక్ష నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్ ప్రమోద్ కుమార్

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

కోగటం విజయభాస్కర్‌రెడ్డి
డిప్యూటీ మేయర్
నగరపాలక సంస్థ, అనంతపురం

అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ప్రియతమ అనంతపురం అర్బన్ శాసన సభ్యులు శ్రీ అనంత వెంకటరామిరెడ్డి గారికి నగర పాలక సంస్థ ప్రజాప్రతినిధులు, ప్రజలకు, వైసిపి నాయకులకు, మిత్రులకు, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

కోగటం వేణుగోపాల్‌రెడ్డి, M.Tech
మున్సిపల్ కాంట్రాక్టర్
అనంతపురం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గ్రామ ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

ప్రజాశక్తి అభిమాని
బుక్కపట్నం మం॥ శ్రీ సత్యసాయి జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గ్రామ ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

గ్రామ సచివాలయం-2
బుక్కపట్నం మం॥ శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం నిలుస్తూ.. నిజాలను నిర్భయంగా వ్రాస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

వై.కుమార్ బాబు   బి.గురుమూర్తి   లక్ష్మినారాయణ
డాక్యుమెంట్ రైటర్స్, బుక్కపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అనంతపురం జిల్లా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

ప్రజాశక్తి అభిమాని,
రాజీవ్ కాలనీ, అనంతపురం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుదంగా మలచి ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరు చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రిక 43వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ బృందానికి హార్థిక శుభాకాంక్షలు. నేడు 77 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకుల జరుపుకుంటున్న ప్రజా ప్రతినిధులు, అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

షేక్ బాబ్జాన్, మైనారిటీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుదంగా మలచి ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరు చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రిక 43వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ బృందానికి హార్థిక శుభాకాంక్షలు. నేడు 77 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకుల జరుపుకుంటున్న ప్రజా ప్రతినిధులు, అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ఎమ్.సునిత కుమారి ప్రిన్సిపల్,
కె.జి.బి.వి స్కూల్ & జూనియర్ కాలేజి,
ఎన్.పి.కుంట

ప్రజాశక్తికి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో..

43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కార్యదర్శులు: యోగానందరెడ్డి, ఎం.పి.డి.ఓ, పుట్లూరు మం॥. ఆనందప్రసాద్, ఈ.ఓ.ఆర్.డీ, పుట్లూరు మం॥.

వాస్తవాలను వెలుగులోకి తెస్తూ ప్రజాశక్తి పత్రిక దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా ప్రజాశక్తి దినపత్రికకు 42వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తూ... ప్రజాశక్తి పాఠకులకు శుభాకాంక్షలు.

ఓ.హర్షవర్ధన రెడ్డి పంచాయితీ కార్యదర్శి కందికాపుల	వై.ఈశ్వరమ్మ పంచాయితీ కార్యదర్శి సూరేపల్లి	ధనలక్ష్మి పంచాయితీ కార్యదర్శి కడవకల్లు	కె.సరోజ పంచాయితీ కార్యదర్శి పుట్లూరు	యస్.రామ్మోహన పంచాయితీ కార్యదర్శి యస్.గూడూరు
యమ్.పెద్దన్న పంచాయితీ కార్యదర్శి కుమ్మనమల	కె.ఓబులేసు పంచాయితీ కార్యదర్శి వెల్లుట్ల	జె.రామాంజనరెడ్డి పంచాయితీ కార్యదర్శి కోమటికుంట్ల	పి.శ్రీనివాసులు పంచాయితీ కార్యదర్శి చెర్లోపల్లి	

ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది - పుట్లూరు మం॥

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


ఇండియా ఫర్ ఇండియా
స్పందించు... సాయం అందించు

మీ వంతు సహాయం ఎన్నో జీవితాలను ప్రభావితం చేయగలదు!

సంప్రదించండి:
మేనేజర్,
ఇండియా ఫర్ ఇండియా
రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్
అనంతపురము
ఫోన్: 9441576527

ఈ QR కోడ్ ను స్కాన్ చేయండి

మా వెబ్ సైట్ ను సందర్శించండి
https://rdtfvf.org/donate



Moncho Ferrer
Programme Director - RDT
VicenteFerrer Rural Development Trust

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుదంగా మలచి ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరు చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రిక 43వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ బృందానికి హార్థిక శుభాకాంక్షలు. నేడు 77 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకుల జరుపుకుంటున్న ప్రజా ప్రతినిధులు, అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

కాయగూరల చంద్ర
రియల్ ఎస్టేట్ వ్యాపారి, బుక్కపట్నం, శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిర్భయంగా వార్తలను ప్రచురిస్తూ, ప్రజల మన్ననలు పొంది, ప్రజల పక్షాన పోరాడుతూ, ప్రజల పక్షపాతిగా ఉంటూ వార్తలను ప్రచురిస్తున్న ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

Dr.K.Bala Naik
Veterinary Assistant Surgeon
Veterinary Dispensary,
N.P.Kunta.

ప్రజాశక్తికి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో..

43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

యోగానందరెడ్డి, ఎం.పీ.డీ.ఓ, పుట్లూరు మం॥.
ఆనందప్రసాద్, ఈ.ఓ.ఆర్.డీ, పుట్లూరు మం॥.

వాస్తవాలను వెలుగులోకి తెస్తూ ప్రజాశక్తి పత్రిక దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తూ... ప్రజాశక్తి పాఠకులకు శుభాకాంక్షలు.

డి.సురేంద్రనాథ్ రెడ్డి పంచాయితీ కార్యదర్శి తక్కల్లపల్లి	పి.వెంకటనాయుడు పంచాయితీ కార్యదర్శి బాలాపురం	విష్ణువర్ధన్ రెడ్డి పంచాయితీ కార్యదర్శి రంగరాజు కుంట	యమున పంచాయితీ కార్యదర్శి అరకటివేముల
సి.ప్రసాద్ పంచాయితీ కార్యదర్శి సి.వెంగన్నపల్లి	ఎ.సాయినాథ్‌రెడ్డి పంచాయితీ కార్యదర్శి మడుగుపల్లి	వి.భాస్కర్ పంచాయితీ కార్యదర్శి గాండ్లపాడు	ఎన్.ఆసీఫ్ బాషా పంచాయితీ కార్యదర్శి కొండేపల్లి
వై.పద్మావతి పంచాయితీ కార్యదర్శి చాలివేముల	యమ్.జయచంద్ర పంచాయితీ కార్యదర్శి ఎ.కొండాపురం	యన్.శ్రీనివాసులు పంచాయితీ కార్యదర్శి గరుగుచింతపల్లి	

ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది - పుట్లూరు మం॥

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ సురేంద్ర
సూపరింటెండెడ్ ఇంజనీరు
అనంతపురము.

ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించుకోవడం జరిగింది. ఈ సంబరాలను మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరుకుంటూ.. వారికి ఇవే స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మీ..
నరసింహులు, AE
APSPDCL, పెద్దపప్పూరు.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

ఎమ్. గౌతమి
జిల్లా కలెక్టర్

ఉమామహేశ్వరమ్మ
జిల్లా వ్యవసాయ అధికారిని, అనంతపురము.

పెద్దపప్పూరు మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు మరియు మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఆంజనేయులు
మండల వ్యవసాయ అధికారి
పెద్దపప్పూరు మం॥

రైతు భరోసా కేంద్రాల అధికారులు పెద్దపప్పూరు మం॥.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వాస్తవాలను వెలుగులోకి తీసుకొనివస్తూ.. అక్షరాయుధాలను సంధిస్తూ.. దూసుకుపోతున్న ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

కె.సులోచన
ఉపాధ్యాయ సిబ్బంది
కె.జి.బి.వి., పుట్లూరు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలు నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళుతూ, అందరి మన్ననలను పొందుతున్న ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో.... మీ...

కె.విజేయుడు
ట్రాన్స్‌కో ఎ.ఇ.,
పుట్లూరు మం॥, అనంతపురం జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

పెద్దపప్పూరు మండల ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు మరియు మండల ప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

బొందలదిన్నె రామయ్య (రామిరెడ్డి)
మండల అధ్యక్షులు, పెద్దపప్పూరు మం॥

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో అను నిత్యం సామాన్యుల గొంతుకగా నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవం శుభాకాంక్షలు. ముందు మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ.... మీ...

మోహన్ కుమార్, తహశీల్దార్, పుట్లూరు మం॥
మల్లేష్ ప్రసాద్, డి.టి, పుట్లూరు మం॥

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

కీర్తి సాగర్
సీనియర్ అసిస్టెంట్

క్రిష్టప్ప ఎం.ఆర్.ఐ	లక్ష్మీ నరసమ్మ జె.ఎ.	టి.అంకన్న వి.ఆర్.ఓ., కోమటికుంట్ల	జె.భాస్కర్ రెడ్డి వి.ఆర్.ఓ., తక్కల్లపల్లి
కె.వెంకటనారాయణ వి.ఆర్.ఓ., పుట్లూరు	జె.ప్రభాకర్ వి.ఆర్.ఓ.,చెర్లోపల్లి	యమ్.శ్రీనివాసులు వి.ఆర్.ఓ.,మడ్డిపల్లి	కె.నరసింహులు వి.ఆర్.ఓ., ఎల్లుట్ల
పి.నాగభూషణం వి.ఆర్.ఓ., మడుగుపల్లి	యు.నరేంద్ర వి.ఆర్.ఓ., బాలాపురం	యస్.రిజ్వాన్ వి.ఆర్.ఓ.,అరకటవేముల	టి.శ్రీనివాసులు వి.ఆర్.ఓ.,కుమ్మనమల

మండల డీలర్లు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుదంగా మలచి ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరు చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రిక 43వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ బృందానికి హార్థిక శుభాకాంక్షలు. నేడు 77 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకుల జరుపుకుంటున్న ప్రజా ప్రతినిధులు, అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ఆర్.రవిప్రసాద్ రెడ్డి,
జిల్లా ప్రధాన కార్యదర్శి,
వైయస్సార్‌సీపీ, పెద్దపప్పూరు మం॥

మీ శ్రేయోభిలాషులు, పెద్దపప్పూరు మం॥

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- ప్రతి సబ్జెక్టులో, ప్రతి చాప్టర్‌కు ప్రతి వారం పరీక్షలు నిర్వహించి ఎప్పటికి అప్పుడు ఫలితాలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేయబడును.
- విద్యార్థులకు సులభంగా ఇంగ్లీషులో మాట్లాడటానికి స్పోకెన్ ఇంగ్లీస్ క్లాసులు నిర్వహించుట.
- మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై అనుభవజ్ఞులైన టీచర్లచే విద్యాబోధన.
- ప్రత్యేక సాఫ్‌వేర్ ద్వారా విద్యార్థులకు హాజరు, మార్కుల జాబితా SMS రూపంలో మీ సెల్‌కు సమాచారం పంపడం.
- రూరప్రాంత విద్యార్థులకు వాహన సదుపాయం కలదు.
- సెమీ రెసిడెన్షియల్ విధానంలో విద్యాబోధన.
- మారిన విద్యా విధానానికి నుగుణంగా కాన్సెప్చవల్ అండర్ స్టాండింగ్ పద్ధతిలో విద్యాబోధన.
- ప్రత్యేకమైన కంప్యూటర్, లాంగ్వేజ్, సైన్స్ ల్యాబ్‌లు మరియు లైబ్రరీల ఏర్పాటు చేయడం జరిగింది. మీ చిన్నారులకు శ్రీ నాగార్జున హై స్కూల్‌లో చేరిపించి వారి భవితకు బంగారు బాటలు వేయండి. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు రెగ్యులర్‌తో పాటు IIT/Medicin Foundation లో CBSE,ICSE &State సిలబస్ ఆధారంగా శిక్షణ మరియు ప్రతి విద్యార్థికి Senior Faculty లచే తయారుచేయబడిన మెటీరియల్ ఇవ్వబడును.
- వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ మరియు వ్యక్తిగత శ్రద్ధ.
- మీ పిల్లల చదువు, వారు సాధించే ఫలితాలు, విషయాలు సవరించాల్సిన, మెరుగు పరచాల్సిన విషయాల గురించి ప్రతి పరీక్ష తరువాత Parent-Teacher Interation " Nagarjuna High School" ప్రత్యేకత.

2022-23 యస్.యస్.సి ఫలితాలలో అత్యధిక Pass Percentage తో అగ్రగామిక నిలచిన సంస్థ
నాగార్జున హై స్కూల్

అడ్మిషన్లు జరుగుచున్నవి

క్లాసులు ప్రారంభం 12/06/2023

2023-24 ఎ.పి.ఆర్.యస్/నవోదయ/సైనిక్ ప్రవేశ పరీక్షలు వ్రాసే విదార్థులకు లాంగ్ టర్మ్ కొరకు అడ్మీషన్లు జరుగుచున్నవి...
మరిన్ని వివరములకు సంప్రదించండి...
నాగార్జున ఇంగ్లీష్ మిడియం హై స్కూల్

కె.నాగరత్నమ్మ B.A, కరస్పాండెంట్
యు.మణికంఠ M.Sc.,B.Ed., కరస్పాండెంట్

ప్రజాశక్తి వార్షికోత్సవ 43 శుభాకాంక్షలు

నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రతి అక్షరం ప్రజల పక్షాన రాస్తూ... దినదినాభివృద్ధి చెందుతూ 43వ వసంతంలోకి అడుగుపెడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ.... స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

నెట్టెం వెంకటేష్ రాష్ట్ర కార్యదర్శి, కనగాపల్లి	యాతం పోతులయ్య మండల కన్వీనర్,	బోయపాటి సుధాకర్ చౌదరి టీడీపీ సీనియర్ నాయకులు, వేపకుంట	బాలా నరసింహ యాదవ్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భానుగోట

బట్టా సురేష్ చౌదరి తెలుగు యువత మండల అధ్యక్షులు కనగానపల్లి	సరిపూటి బాలయ్య మాజీ సర్పంచ్ కనగానపల్లి	పూజారి నాగభూషణం హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కనగానపల్లి	చల్లా బాలక్రిష్ణ టీడీపీ సీనియర్ నాయకులు కనగానపల్లి	బిల్లే దామోదర్ క్లస్టర్ ఇన్‌ఛ్చార్ కనగానపల్లి